
"బ్రాంచి: శేర్యాల, వరంగల్ జిల్లా."

స్థాపితము 1925 [illegible]

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 77 : : హైదరాబాద్, శనివారం 25 - 3 - 1961 : : 6 పేజీలు: 10 నయాపైసలు

శ్రీ వేంకటేశ యాత్రా స్పెషల్

కాశ్మీర్, ఉత్తర దేశ, బదరీ యాత్రలు

40 [illegible] 55 రోజులు.

28-4-1961 తేదీన [illegible] బయలు దేరును.

పూర్తి వివరాలకు:

ప్రొప్రైటర్, 60-A, మహాత్మాగాంధీ రోడ్, సికింద్రాబాద్ ఫోన్: 8074.

బ్రాంచి: మదురై రమణయ్య, సాహిత్య సదన్, బుక్ సెల్లర్స్ వరంగల్.

[Excellent]

రెవిన్యూ బోర్డు రద్దుప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదు

సప్లిమెంటరీ డిమాండ్లకు శాసనసభ ఆమోదం

సివిల్ కోర్టులకు రెవిన్యూ వివాదాల మార్పిడి విషయం పరిశీలనకు ఆర్థికమంత్రి హామీ

హైద్రాబాద్, మార్చి 24

రెవిన్యూ బోర్డును రద్దుచేసి దాని స్థానే రెవిన్యూ కమీషనర్లను నియమించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించడం లేదని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

ఆర్థికమంత్రి వివిధ శాఖల పద్దులకింద సమర్పించిన 19,47,64,000ల సప్లిమెంటరీ డిమాండ్లను సభ ఆమోదించిది అన్ని కోత తీర్మానాలు త్రోసిపుచ్చబడ్డాయి.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ సభకు అధ్యక్షత వహించారు.

సప్లిమెంటరీ డిమాండ్లపై జరిగిన చర్చకు ఆర్థికమంత్రి సమాధానమిస్తూ పిఠాపురంలోని ఏలేటి రిజర్వాయరును మూడవ ప్రణాళికలో చేర్చామని, ఇది పూర్తయితే 74 వేల ఎకరాల భూమిసాగుబడికాగలదన్నారు. ఈపథకం ప్రాథమిక పనులకుగాను ప్రస్తుత బడ్జెట్‌లో కొంత డబ్బు కేటాయించబడిందనికూడా ఆయన తెలియజేశారు.

తహసీల్దారులకు, డిప్యూటీ కలెక్టర్లకు పని భారం దృష్ట్యా రెవిన్యూ వివాదాలను సివిల్ కోర్టులకు మార్చే విషయాన్ని పరిశీలించడానికి ఆర్థికమంత్రి సూత్రప్రాయంగా అంగీకరించారు.

విశాఖపట్టణంలోని అనకాపల్లి వసతి గృహ నిర్మాణం త్వరలో పూర్తి కాగలదని విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు నిర్లక్ష్యం చేయబడ్డాయనటం సరిగాదని ఆయన అన్నారు.

పాలసీ విషయాలపై సలహాలనివ్వడానికి ప్రభుత్వ వివిధ శాఖలకు సంప్రదింపుల సంఘాలను ఏర్పాటుచేసే విషయాన్ని పరిశీలించగలమన్నారు. ఈ సంఘాలలో శాసనసభ్యులు ఇతర నిపుణులు సభ్యులుగా వుంటారు.

పరిపాలనా సంస్కరణల సంఘం నివేదికలను అమలుపరచే విషయాన్ని మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తున్నదని ఆర్థికమంత్రి తెలియజేశారు.

మద్య నిషేధశాఖను పోలీసుల నుండి ప్రత్యేక ఏజెన్సీకి మార్చివేయడంవల్ల ఆదనపు ఖర్చేమీ లేదన్నారు ఆర్థిక మంత్రి

స్థానిక అభివృద్ధి పనులు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలకు నీటిసరఫరాకు రు. 4 కోట్లు ఖర్చు పెట్టాలని ప్రభుత్వము సంకల్పించి ఈ మొత్తాన్ని కేంద్రం కేటాయించిందని తెలిపారు వీరు

అల్పసంఖ్యాక భాషా వర్గాలవారి పిల్లలకు వారి మాతృభాష ద్వారా విద్య గరపడానికి తగిన సౌకర్యాలు చేయబడ్డాయని తెలిపారు.

ఎన్. జి. వోలకు గృహవసతి

ఎన్. జి. వోలకు 1956 నుండి ఇప్పటి వరకు 95 లక్షల ఖర్చుతో 11 6 క్వార్టర్సును నిర్మించామని, ఇందుకై ప్రస్తుతసంవత్సరం 89 క్వార్టర్సు నిర్మాణానికి రు. 8 లక్షలు కేటాయించబడినాయని ఆర్థికమంత్రి విశదీకరించారు

మొదట్లో శ్రీ డి. వి. సుబ్బారావు (కమ్యూ) వృథా ఖర్చును చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు. మద్యనిషేధశాఖను పోలీసులనుండి మార్చివేయడంద్వారా [illegible] పోలీసులు మద్య నిషేధ అధికారులు అవినీతి చెచ్చు పెరిగిందని ఆయనన్నారు.

అనకాపల్లిలోని హరిజన వసతి గృహ నిర్మాణం పూర్తిచెయ్యాలని శ్రీ అప్పారావు (స్వతంత్ర) కోరారు

పరిపాలనాసంస్కరణల సంఘంలో అనధికారులకు స్థానమివ్వనందుకు అంథోని రెడ్డి (కాం) ప్రభుత్వాన్ని నిందించారు.

శ్రీ కోటిరెడ్డి (కాం) అరకులోయలో కాఫీ పంటలను చేపట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు.

శ్రీయుతులు జి. నాగేశ్వరరావు (కమ్యూ) సత్యనారాయణ (కాం) వెంకట్రప్ప (కాం) రంగనాథరావు (కమ్యూ) తదితరులు కూడా ఈచర్చలో పాల్గొన్నారు.

రాష్ట్ర అత్యవసరనిధి

హైద్రాబాదు, మార్చి 24

రాష్ట్ర అత్యవసరనిధిని 61లక్షల నుండి కోటిరూపాయలకు పెంచే ఒక బిల్లును శాసనసభ నేడుఆమోదించింది. ప్రస్తుతం ఉన్న 61 లక్షల అత్యవసర నిధి కలాపాలకు చాలదని భావించి ఈవిధంగా పెంచబడింది.

లావోస్‌లో కమ్యూనిస్టు దాడులు

ప్రెసిడెంట్ కెన్నడీ హెచ్చరిక

వాషింగ్టన్, మార్చి 24

బయట నుండి మద్దతు కలిగిన కమ్యూనిస్టు దాడులు లావోస్‌లో ఆపివేయబడాలని నిన్న విలేఖరుల గోష్ఠిలో అమెరికాఅధ్యక్షుడు కెన్నడీ హెచ్చరిక చేశారు. ఆ దాడులకు స్వస్తిచెప్పకున్నచో లావోస్ తటస్థ విధానమునకు సుముఖంగా వున్న దేశాలు తాము చేయవలసిన పనిని అమెరికాతోనేకాక సీటో సమావేశములోకూడ యోచించాల్సి వుంటుందని ఆయన అన్నారు.

అమెరికా తటస్థ స్వతంత్రలావోస్‌నకు గట్టి మద్దతును యివ్వగలదని కెన్నడీ పునరుద్ఘాటించారు. ప్రస్తుత మున్న లావోస్ ప్రభుత్వమున కిచ్చు మద్దతు ముఖ్యోద్దేశం అదేనని కూడ కెన్నడీ అన్నారు.

లావోస్ విషయం శాంతియుతంగా పరిష్కరింపబడుటకు సంప్రదింపులు జరుపాలని బ్రిటన్ యీ మధ్య చేసిన సూచనలను అమెరికా బలపరుస్తున్నదని కెన్నడీ అన్నారు. లావోస్ స్వాతంత్ర్యమును కోల్పోయిన పూర్తి అగ్నేయ ఆసియాకే ముప్పుకాగలదు. అమెరికా లావోస్‌లో శాంతినికాంక్షిస్తుంది. యుద్ధాన్ని కాదు. అచటతటస్థ [illegible] అని కెన్నడీ చెప్పారు.

బ్రిటన్ ప్రతిపాదనకు రష్యాజవాబు ఎట్లుందో యిపుడే చెప్పలేం. అయితే జవాబు సుముఖముగానే యుండగలదని కెన్నడీ ఆశించారు.

లావోస్‌లో తీవ్రపరిస్థితులుఉన్నట్లు కెన్నడీ అంగీకరించారు.

రష్యా, అమెరికా సంబంధాలు కొంతవరకు మెరుగుకావచ్చునని కెన్నడీ ఆశాభావం ప్రకటించారు. కాని లావోస్, అణుప్రయోగాలఆపుదల విషయములో రష్యాజవాబు అందువరకు భవిష్యత్తు సంబంధాలపై అభిప్రాయం తెలుపుటకు నిరాకరించారు. ఇంతలో ఆండ్రీ గ్రోమికోను తాను కలియు వుద్దేశం లేదని కెన్నడీ స్పష్టం చేశారు.

శాసనసభచేరెండు బిల్లుల ఆమోదం

మరో మూడుబిల్లులు ప్రాంతీయ సంఘమునకు నివేదన

హైద్రాబాదు, మార్చి 23

జాతీయ రహదారుల వెంటనుండు భూముల ఉపయోగ విషయములో దేశమంతా ఒకే చట్టము ండాలని సూచిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభనిన్న ఒక తీర్మానము నామోదించింది. ఈ విషయాలను ఆంధ్ర ప్రదేశ్‌లో చట్టం ద్వారా ప్రవేశ పెట్టుటకు పార్లమెంటుకు అధికార మీయబడింది.

నిన్న శాసనసభ రెండు బిల్లులను మోదించి మరో మూడు బిల్లులను ప్రాంతీయ సంఘమునకు నివేదించింది.

ఆమోదింప బడిన రెండుబిల్లులందు ఒకటి అత్యవసర వస్తువుల కంట్రోలు, రిక్విజిషనింగ్ (తాత్కాలిక అధికారాలు) సవరణబిల్లు రెండవది కొన్ని ఉద్యోగాల విషయంలో కనిపించేవేతనాల నిర్ణయమునకు ఏర్పాటు చేయబడిన కాలమును పొడిగించుటకు ఉద్దేశింపబడినది.

హైద్రాబాదు పురపాలక సంఘాల హైద్రాబాదుజిల్లా పురపాలకసంఘాల (ఆంధ్రప్రదేశ్) సవరణబిల్లు; ఆంధ్రప్రదేశ్ పంచాయతి సమితులు జిల్లా పరిషత్తుల (ద్వితీయ సవరణ) బిల్లు ఆంధ్రముగికేపేటల అభివృద్ధి (భూమి స్వాధీనం) ఆంధ్రప్రదేశ్ ఎక్సైజు సెన్సియన్, సవరణబిల్లు అను మూడు బిల్లులు ప్రాంతీయ సంఘమునకు నివేదించ బడినవి.

గమనిక

శ్రీరామ నవమి సందర్భంగా నేడు మాకార్యాలయానికి సెలవు, కావున రేపటి పత్రిక వెలువడదని పాఠకులుగమనింప ప్రార్థన.

గో. ప. మే.

జనరల్ అసెంబ్లీనుండి పోర్చుగీసు ప్రతినిధి వర్గం వాకౌటు

న్యూయార్కు, మార్చి 24

అంతర్జాతీయ సమితి అంగోలా విషయంలో కల్పించుకొనుచున్నందుకు తన తీవ్ర వ్యతిరేకతను తెలియజేస్తూ నిన్న సమితి జనరల్ అసెంబ్లీ నుండి పోర్చుగీసు ప్రతినిధి వర్గం వాకౌటు చేసింది. పోర్చుగీసుప్రధానప్రతినిధి డా॥ వాస్కోగారిన్ అసెంబ్లీ స్టీరింగుకమిటీ చేసిన ప్రతిపాదనను మిక్కిలి విమర్శించాడు. అంగోలా సమస్యను 99 గురు సభ్యులుగల ప్రపంచ ఫోరం చర్చించాలని స్టీరింగు కమిటీ సూచించింది. ఈ విషయమై పోర్చుగీసు ఏమీ పట్టించుకోకుండా అసెంబ్లీనుండి ఉపసంహరించుకుంటుందని ఆయన ప్రకటిస్తూ తన ప్రతినిధివర్గంతో సభ విడిచి వెళ్ళాడు.

ఈ విధంగా వాకౌటుచేసిన దేశాలలో పోర్చుగీసు మూడవది. తమ అంతరంగిక వ్యవహారాలలో సమితి జోక్యం చేసుకుంటున్నదని ఆరోపిస్తూ ఇంతకు ముందు దక్షిణాఫ్రికా, ఫ్రాంస్ దేశాలు వాకౌట్ చేశాయి.

అంతరంగిక వ్యవహారాలందు జోక్యం కల్పించుకొనుటకు సమితి నిబంధనల ప్రకారం వీలులేదు. కాని విషయం ప్రపంచ సమస్య అయినట్లు అవుతే సమితి జోక్యం చేసుకోవచ్చునని వాదించబడింది.

శ్రీశైల జలవిద్యుత్తుప్రాజెక్టు పనుల నారంభించుటకు కేంద్రానుమతి

శీఘ్రమే లభించగలదని మంత్రి శ్రీ అల్లూరి ఆశాభావం

హైదరాబాదు, మార్చి 24

నలభై తొమ్మిదికోట్ల రూపాయల వ్యయంతో నిర్మించుటకు తలపెట్టబడిన శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టునకు కేంద్ర ప్రభుత్వం శీఘ్రముగా అనుమతి ఇవ్వగలదని నేడు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో విద్యుత్తు, విద్యుత్తు పథకముల పెట్టుబడుల కిద రు. 16.61 కోట్ల బడ్జెటు డిమాండ్ల చర్చకు సమాధానమిస్తూ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆశాభావము వెలిబుచ్చారు. తృతీయ ప్రణాళికా కాలంలో యీ ప్రాజెక్టు నిమిత్తం కేంద్రానుమతితో రు. 8 కోట్లు కేటాయించ బడినవని కూడ ఆయన చెప్పారు.

"శ్రీశైలంప్రాజెక్టును తృతీయ ప్రణాళికలో చేర్చుటకు భారతప్రభుత్వము అంగీకరించింది. మహారాష్ట్ర ప్రభుత్వం ఎట్టివ్యతిరేకతను ప్రదర్శించినా ప్రాజెక్టుపనులను అతి శీఘ్రకాలంలో ప్రారంభించేందుకై భారత ప్రభుత్వ అంతిమమంజూరీని పొందుటకు రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయత్నాలు కొనసాగిస్తుంది" అని శ్రీ అల్లూరి అన్నారు.

దేశంలో యింతవరకునిర్మింపబడిన అన్ని జలవిద్యుత్తు ప్రాజెక్టులకన్న మిక్కిలి స్వల్పవ్యయంతో నిర్మింపబడు యీప్రాజెక్టు ప్రాముఖ్యతను భారత ప్రభుత్వం గుర్తించింది. శ్రీశైలం ప్రాజెక్టు అంతర్భాగమైన నాగార్జున జలవిద్యుత్తు పథకమునుండి వున్నతమగు 2లక్షల కిలోవాట్ల విద్యుత్తుకాక యీప్రాజెక్టునుండి అంతిమంగా 7 45 లక్షల కిలోవాట్ల విద్యుత్తు లభిస్తుంది. శ్రీశైలంప్రాజెక్టు జాతీయనిధిగా పరిగణింపబడుకుంది. దీనివలనరాయలసీమ, తెలంగాణ, కోస్తాజిల్లాలలో అధికభాగాలకుఅభివృద్ధిచేకూరగలదు

రాయలసీమ మెట్టప్రాంతాలకు బావులనుండి నీరద్వారాచేయుటకు యీ ప్రాజెక్టు విద్యుత్తు లభింపజేసి తద్వారా కాటకమునకుగురియగు ఆప్రాంతమును సస్యశ్యామలం చేయగలదని శ్రీ సత్యనారాయణరాజు అన్నారు.

ఏదోఒకరాష్ట్రం వ్యతిరేకతను చూపుచున్నదని భారతప్రభుత్వం యీనివేదనను [illegible] ప్రాజెక్టుపనులను ప్రారంభించుటకు అనుమతించకుండాపుండలేదు భారత ప్రభుత్వం యీప్రాజెక్టునకు అనుమతించునపుడు జాతిశ్రేయస్సును దృష్టిలోయుంచుకుంటుంది. అన్ని రాష్ట్రాలుకూడ జాతిశ్రేయస్సునే ప్రధానధ్యేయంగా కలిగియుండుట పురోగతమన్నారు శ్రీసత్యనారాయణ రాజు.

ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక పనులు ద్వితీయప్రణాళికలోనే చేపట్టబడినవని, కేంద్రం దీనినిర్మాణమునకు అడ్డుచెప్పబోదని, అందుకు కారణం ప్రాజెక్టు మిక్కిలి ప్రాముఖ్యత కలిగియుండుటేనని శ్రీ సత్యనారాయణరాజు చెప్పారు.

వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరాచేయు విషయానికి అధిక ప్రాధాన్యమిచ్చుటకు తత్సంబంధ అధికారులు ఆలోచించబడినారని విద్యుత్తు ప్రాజెక్టుల పథకాలలో గ్రామీణ విద్యుదీకరణకు ప్రముఖస్థాన మీయబడినదని, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలో విద్యుత్తు రేట్లను ఒకే విధంగా మార్చు ప్రతిపాదనను రాష్ట్ర విద్యుత్తు బోర్డు పరిశీలించుచున్నదని, విద్యుత్తు పంపకం విషయంలోనే కాక పుత్పత్తి, ట్రాన్స్‌మిషన్ విషయాలనుకూడ స్వాధీనంచేయాలని బోర్డు చేసిన సూచన ప్రభుత్వ పరిశీలనలో నున్నదని పబ్లిక్ వర్క్సు మంత్రి అన్నారు.

విద్యుత్తు కేటాయింపు చాలా స్వల్పంగా యుందని ఒక సభ్యుడు అసంతృప్తిని వెల్లడించిన విషయాన్ని ప్రస్తావించి యితర శాఖలలో యేమైనా మిగులుకనిపించిన విద్యుత్తు ప్రాజెక్టులకు మార్చబడునని మంత్రి చెప్పారు.

"పూర్తి అవసరాల నాదుకొనుటకు తృతీయ ప్రణాళికలో విద్యుత్తు ప్రాజెక్టులకై రు. 90 కోట్లను కేటాయించబడవలసి వుండెను కాని ప్రభుత్వం రు 649 కోట్లు మాత్రమే కేటాయింపునకు గలిగింది. కేంద్రం నాగార్జున సాగర్ ప్రాజెక్టును కేంద్ర ప్రాజెక్టుగా భావించి యాజమాన్యములోకి తీసుకున్నచో రు 90 కోట్ల కేటాయింపునకు వీలుండేది. నాగార్జున సాగర్ ప్రాముఖ్యతను గమనించి దానిని తన యాజమాన్యంలోకి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వమును రాష్ట్ర ప్రభుత్వం యెంతకోరినా లాభంలేకపోయింది" అని మంత్రి తెలిపారు. ఈ మధ్యే పంటా స్కర్ నివేదిక ప్రకారం మద్రాస్ నుండి ఆంధ్రకు మార్చబడిన సత్యవీడు కాలూకా విద్యుత్తు ప్రాజెక్టులకు రు. 10 లక్షల ప్రత్యేక కేటాయింపు చేయాలని శ్రీ పి. గోపాల్ రెడ్డి చేసిన సూచనను ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

తెలంగాణ గ్రామీణ విద్యుదీకరణ విషయంలో అలక్ష్యం చేయబడిందన్న ఆరోపణను ఖండిస్తూ ఆంధ్ర ప్రదేశ్ అవతరించినప్పటినుండి యింతవరకు తెలంగాణలో 450 గ్రామాలకు విద్యుత్తు లభింపచేయ బడిందని. అంతకు పూర్వం 20 గ్రామాలకు మాత్రమే విద్యుత్తు వుండేదని శ్రీ అల్లూరి అన్నారు.

ఆ తర్వాత అన్ని కోత తీర్మానాలను త్రోసివేస్తూ శాసనసభ డిమాండ్లను ఆమోదించింది.

నగరంలో దారుణ హత్య

హైద్రాబాద్, మార్చి 24

చార్మినార్ సమీపంలో నున్న సిటిజన్స్ సోషల్ క్లబ్బులో గతరాత్రి ఆ క్లబ్ మేనేజర్ ఘోరంగా హత్యచెయ్యబడ్డాడు. తాహర్ బిన్ అలీ అనే వ్యక్తి మరి ఆరుగురితో కలిసి ఈ మానవ కృత్యానికి పాల్పడినట్టు తెలుస్తున్నది. పోలీసులు ఇంకా ఎవ్వరినీ నిర్బంధించలేదుగాని వీరికోసం గాలిస్తున్నారు.

నిన్న అర్ధరాత్రి వేళ తాహర్ తన సహచరులతో ఆ క్లబ్బులో ప్రవేశించి కొంత డబ్బు ఇవ్వవలసినదిగా మేనేజర్ జోషీని అడిగాడు. డబ్బు ఇవ్వడానికి అతను నిరాకరించడంతో తాహర్ పాకుతో జోషీ రొమ్ముమీద పొడిచాడు జోషీ అక్కడి కక్కడే మరణించాడు. వెంటనే తాహర్ అతని బ్రీఫ్‌కేసు రూ. 80 సంగ్రహించి పలాయితులయ్యారు.

భారత సేనలకు షోంబే బెదిరింపు

బాధ్యతారహిత వ్యక్తిచేసిన ప్రకటన అని శ్రీ నెహ్రూ వ్యాఖ్యానం

న్యూఢిల్లీ, మార్చి 24

కాంగోపరిషత్తిన భారతసేనలకు వ్యతిరేకంగా కటాంగాలో అధ్యక్షుడు షోంబే యిచ్చిన బెదిరింపు "బాధ్యతారహిత వ్యక్తి చేసిన బాధ్యతారహిత ప్రకటన" అని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు వ్యాఖ్యానించారు.

"భారతసేనలు కటాంగాలోకి ప్రవేశించిన యుద్ధం తప్పదని షోంబే చేసిన ప్రకటన భారతప్రభుత్వమునకు తెలుసునా? తెలిసినచో భారతప్రభుత్వ అభిప్రాయమేమిటి" శ్రీమతి మైమూనాసుల్తాన్ అడిగిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ పైవిధంగా అన్నారు

"షోంబే ప్రకటనను ప్రధాని బాధ్యతారహితమైనదిగా వ్యాఖ్యానించారు. మరియీవిషయం సమితి కార్యదర్శికి తెలుపుట జరిగిందా?" అని శ్రీ ఎస్.ఎమ్. కెర్వీ ప్రశ్నించగా భారతప్రభుత్వం సమితియందలి తన ప్రతినిధితో సదా సంప్రదించుచున్నదని. ఎప్పుడైనా యేవైన పరిస్థితులు వుత్పన్నమైనచో కార్యదర్శికి తెలియజేయబడుచున్నవని శ్రీ నెహ్రూ సమాధానమిచ్చారు.

కాంగోపరిస్థితుల విషయాలో పెక్కుప్రశ్నలకు సమాధానమిస్తూ కాంగోప్రధాని పాట్రిస్ లుముంబా హత్యోదంతమును విచారించుటకు కొందరు న్యాయమూర్తులను నియమించుమని సమితి ప్రధాన కార్యదర్శి హేమ్‌కోర్టును కోరినాడని శ్రీ రాధారామన్‌కు ప్రధాని తెలిపారు

పశ్చిమ దౌత్యాలయాలకు చెందిన కొందరు పుద్యోగులు కాంగోకు పంపిన భారత సేనపై దుష్ప్రచారం చేయుచున్న మాట వాస్తవమేనా? అని శ్రీ ఆచార్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కొందరు పుద్యోగులు సమితికే వ్యతిరేకంగా ప్రచారం సాగించుచుండుట మిక్కిలి దురదృష్టమని, కొంతవరకు భారతసేన వ్యతిరేక ప్రచారం కూడ జరుగుచున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

స్టాన్లీవిల్లే సేనలు కాంగో యే భాగంలోనైనా ప్రవేశిస్తే వాటిని వెనకకు వెట్టుటకు భారత సేనలు ఉపయోగించ బడునా? అని శ్రీ బ్రజేశ్వర్ ప్రసాద్ అడిగారు.

భారత సేనలు కాంగో ప్రజా ఉద్యమాలను వినియోగించ బడకూడదని నచ్చచెప్పుట జరిగిందని. భారత సేనలు మిక్కిలి వ్యాపింపచేయకుండా ఒకే యూనిట్‌గా స్వంత కమాండ్‌క్రింద నుంచుటకు సలహా ఇచ్చామని శ్రీ నెహ్రూ తెలిపారు.

కటాంగాకు వెళ్ళవలసివస్తే బెగిరిపుల లెక్కచేయం

కాంగోనందలి భారతసేనలు తమ పనికి సంబంధించినంత వరకు కటాంగాకు వెళ్ళుటతోనేనో సమితి యేమి చేయుమనికోరినా చేయగలవని నేడు లోకసభలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ప్రకటించారు.

భారత సేనలు కటాంగాకు పోవలసిన పరిస్థితి వచ్చినచో షోంబే బెదిరింపు లెక్కించక అని అచటికి పంపబడునని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

కాంగోవిషయాన్ని గూర్చి మాట్లాడుచు అచటి భారతసేనలు భారతదేశ మరియు సమితి ప్రయోజనాలు సమితిక్రిందనిలేయునని, కాంగో అంతరంగిక వ్యవహారాల్లో మరియు జోక్యం కలిగించుకొనుట మన అభీష్టంకాదని, కాంగో పార్లమెంటును సమావేశపరచి దాని ద్వారా ప్రభుత్వ నిర్ణయం అవుతాలని 6 మాసాలక్రింద భారతదేశమిచ్చిన సలహాను పాటించి యున్నచో పరిస్థితులు యిలా మారేవికావని శ్రీ నెహ్రూ అన్నారు.

(6 వ పేజీ చూడుడు)

తృతీయ ప్రణాళికలో సమాజ సంక్షేమ కృషి

రాష్ట్రసాంఘికసంక్షేమ సలహామండలుల అధ్యక్షుల వార్షిక సమావేశంలో శ్రీమతి దేశముఖ్ ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 24

తృతీయ ప్రణాళికలో సాంఘిక సంక్షేమ కార్యకర్తల ముఖ్య కర్తవ్యం- ఇంతవరకు జరిగిన కృషిని సమీక్షించి, మెరుగుపరచడం, సామాజిక-ఆర్థికాభివృద్ధి కార్యక్రమాన్ని ఫలప్రదం చేయడం అని కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ యీవేళ ఇక్కడ విజ్ఞాన భవనంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా మండలుల అధ్యక్షుల 7 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

కార్యకర్తలంతా ప్రయత్న పూర్వకంగా తమశక్తియుక్తులన్నీ కేంద్రీకరించి వచ్చే 5 ఏళ్ళలో మన సంక్షేమ సేవా సౌకర్యాలను ఒక కనీస ప్రమాణానికి పెంచినట్లయితే సమాజంలో అతిదుర్బలులైన వారికి శాశ్వతమైన ఉపకారాన్ని చేసినవారం అవుతామని అన్నారు శ్రీమతి దేశముఖ్.

విధాన నిర్దేశాలు సాంఘిక సంక్షేమావశ్యకతను హృదయపూర్వకంగా గుర్తించాలనీ, సాంఘిక సంక్షేమం అంటే దయాధర్మభిక్షం అనే దురభిప్రాయాన్ని పోగొట్టుకోవాలనీ, శ్రీమతి దేశముఖ్ వక్కాణించారు

1960 జూలైలో న్యూఢిల్లీలో జరిగిన సాంఘికసంక్షేమ మంత్రుల తొలి సమావేశాన్ని గురించి ప్రస్తావిస్తూ, సాంఘిక సంక్షేమ పరిశీలక బృందం చేసిన ముఖ్యమైన సిఫార్సులను ఆమోదించడానికి ఆ సమావేశంలో జరిపిన చర్చలు ఎంతో తోడ్పడ్డాయనీ, తృతీయ ప్రణాళికలో సాంఘిక సంక్షేమ పథకాలను రూపొందించడానికి ప్లానింగుకమిషన్ తొలిసారిగా ఒక ప్రత్యేక బృందాన్ని నెలకొల్పిందనీ అన్నారు.

కానైతే, ప్లానింగు కమిషను ఆయా సాంఘిక సంక్షేమ కార్యక్రమాల అవశ్యకతను ప్రాధాన్యాన్ని నిర్ణయించడంతో ఆతర్వాత వేరే పద్ధతిని అవలంబించిందనీ, దానితో యీ కార్యక్రమాలకు తక్కువ సొమ్ము కేటాయించడం జరిగిందనీ, శ్రీమతి దేశముఖ్ అన్నారు. భారత ప్రభుత్వం కేంద్ర సాంఘిక సంక్షేమ మండలిని చట్టబద్ధమైన సంస్థగా రూపొందించడానికి నిశ్చయించిందనీ, ఇందు నిమిత్తం యీ సంవత్సరంలోనే ప్రభుత్వం పార్లమెంటులో ఒక బిల్లును ప్రతిపాదించగలదనీ శ్రీమతి దేశముఖ్ వెల్లడించారు. అయితే ఇందువల్ల లోర్డు నిర్వహణ విధానంలో పెద్ద మార్పు ఏమీరాకపోయినా, ఒక వివాదాస్పదమైన అంశం పరిష్కారంఅయినట్లవుతుందనీ, రాష్ట్ర మండలులకు కూడా అనురూపమైన ప్రతిపత్తి ఏర్పడడానికీ, నిర్దిష్టమైన బాధ్యతలు సంక్రమించడానికీ ఇది దారితీయవచ్చునని అన్నారు.

(6 వ పేజీ చూడుడు)

సిక్కిమ్ రాఫిల్

నమ్మకమైన నగదు బహుమతులు

ఉత్తమమైన మొదటి బహుమతి రు: 1,0 000/- గెలవండి!

మరియు అనేక ఇతర బహుమతులు గలవు.

7-1-1961 తేదీన జరిగిన డ్రాఫలితములు

మొదటి బహుమతి గెలిచినవారు: శ్రీ చాంద్ సింగ్; తండ్రి లక్ష్మణ్ సింగ్, గ్రామంపోస్టుదగ్గు, (పయా) మోగ, జిల్లా ఈరోజ్‌పూర్ (తూర్పుపంజాబ్)

రెండవ బహుమతి గెలిచినవారు; శ్రీమతి కళావతి, భర్త కాశీలాల్ వాషర్‌మన్, జి. ఎక్సుప్రెస్, లాండ్రీ, ఖన్నా, జిల్లా లుధియానా (తూర్పు పంజాబు),

మూడవ బహుమతి గెలిచినవారు: శ్రీ దయారామ్ వి, ధాకర్ C/O స్యూనత్ గ్రాంకాలరీ పి. ఓ. తెకెనగర్; జిల్లా బర్ద్వాన్ (పశ్చిమ బెంగాల్).

బహుమతి మొత్తము స్టేట్ బ్యాంకులో డిపాజిట్ చెల్లించనైనది అదే గొప్ప సెక్యూరిటీ బహుమతిపైకమునకు సిక్కిం ప్రభుత్వముదే బాధ్యత.

రాబోవు బహుమతి మీదే కావచ్చు!

చందా టికెట్ విలువ: రు 1/ 19 టికెట్ల పుస్తకము రు.12/- మాత్రమే.

ఆర్థికావసరములకు తగియున్నది.

ముగింపు తేది: 22 4-1961 డ్రా తేది: 30-5-196

టికెట్లకు ఫారములకుసంప్రతించండి: గౌరవకార్యదర్శి: హెచ్ ఆర్ ధారిటిస్ ఫండ్: గంగ్‌టోక్ (సిక్కిమ్)

భారతీయ శిక్షాస్మృతి సెం. 294-ఎ సెక్షనుప్రకారము (11-జి ఎస్-1-59) తేది 2-4-1959 లో సిక్కిమ్ ప్రభుత్వామోదమునుపొందియున్నది.

ప్రత్యేకంచి వివాహములకు శుభ కార్యములకు

బనారస్, తారుబన, జంగుల, టస్సున్ చీరెలు

రూ॥ 100 మొదలు, 500 వరకు

తగిన బ్లౌజులు రూ॥ 10 నుంచి 60 వరకు

అన్నిరకముల, పట్టు, శిల్కు, నూలు, చీరెలు లభించును

యెల్లప్పుడు రాగలరనిప్రార్థన

శుభ ముహూర్తములకు, బనారస్, పెంగులూరు, కంచి, వడీన వస్త్రములకు

N.N CLOTH MERCHANT ESTD 1914

నీలకంఠం వర్సిములు

సిల్కు, చీరెల పట్టులమయం.

సుల్తాన్‌బజారు, హైద్రాబాద్ ఫోన్ 45[illegible]

పాకిస్తాన్ అధ్యక్షునికి రాష్ట్రపతి అభినందనలు

న్యూఢిల్లీ, మార్చి 24

పాకిస్తాన్ దినోత్సవ సందర్భంలో పాకిస్తాన్ అధ్యక్షునికి రాష్ట్రపతి డాక్టర్ రాంజేంద్రప్రసాద్ క్రింది అభినందనల సందేశం పంపారు:-

"పాకిస్తాన్ దినోత్సవ శుభ సందర్భంలో, భారత ప్రభుత్వం తరపునా, ప్రజల తరపునా నా తరపునా, మీకూ, పాకిస్తాన్ ప్రజలకూ మా హృదయపూర్వక అభినందనలు. మీరు ఆయురారోగ్యాలతోనూ, పాకిస్తాన్ ప్రజలు శ్రేయస్సౌభాగ్యాలతోనూ వర్ధిల్లాలని మా శుభాకాంక్షలు."

గర్భ నిరోధక ఔషధాన్ని గురించి పరిశోధనలు

న్యూఢిల్లీ, మార్చి 24

మెటాక్జీలో హైడ్రోక్వినన్ అనే మందును వాడితే గర్భధారణ రేటు తగ్గగలదని కలకత్తాలోని అఖిలభారత పారిశుద్ధ్య ప్రజారోగ్య సంస్థ జరిపిన పరిశోధనలవల్ల తేలింది. ప్రయోగార్థము యీ మందు వాడి చేసిన వారిలో దానివల్ల ఎట్టి నష్టమూ కలుగలేదు. ఈ మందును గురించిన పరిశోధనలు యిప్పుడు తీవ్రతరం చేయబడ్డాయి. గర్భ నిరోధక ఔషధాల అభివృద్ధి పరిశోధనల సమీక్షకు భారత ప్రభుత్వం నెలకొల్పిన సంఘం యీ పరిశోధనా ఫలితాలను పరిశీలించి దానిని గర్భ నిరోధక ఔషధంగా సిఫార్సు చేయడానికి ఇప్పుడే వీలు లేదని తెలియజేసింది. ప్రభుత్వము ఆ సిఫార్సును ఆమోదించారు. కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ మొన్న లోక్ సభలో శ్రీ డి సి. శర్మ అడిగిన ప్రశ్నకు ఇచ్చిన లిఖిత సమాధానములో పై సమాచారాన్ని తెలియజేశారు.

మీ యిష్టంవచ్చినది తినండి

హ్యూలెట్స్

మిక్స్చర్

(భోజనానంతరం కలిగే కడుపు నొప్పిని పూర్తిగా పోగొడుతుంది

సి.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

36/A. చైనీయప్పు నాయక్ స్ట్రీట్, మద్రాసు-3

PMT CJH 1128

29 వ సంయుక్త వారము

ఎస్.ఎ. టి. వారి

శ్రీసీతారామ కళ్యాణమ్

(తెలుగు)

రహత్ - ముషీరాబాద్

రీగల్ - ఖైరతాబాద్

3 ఆటలు: 2-0, 5-45, 9-30.

మరియు

నాగేశ్వర్ - కొత్తగూడెం

అలంకార్ - సూర్యాపేట

దిల్ షుక్ - బోధన్

—ఈస్టు ఇండియా విడుదల.

(Trupix)

6 వ సంయుక్త వారము

శ్రీ రాజరాజేశ్వరి ఫిలిం కంపెనీ వారి

ఉషా పరిణయం

రాయల్

హైదరాబాద్

రాజేశ్వర్

సికిందరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

మార్కండేయ- వరంగల్

—ఈస్టుఇండియా విడుదల.

(Trupix)

శ్లో॥ సం॥ చైత్ర శు॥ నవమి రా॥ 11-40 పునర్వసు మా॥ తి॥ సా. వ. 6-0 మొ॥ 7-48 వరకు

శ్రీ రామనవమి

(శాలివాహన శకము: 4-1-1883)

25-3-1961 శనివారము

శ్లో॥ సం॥ చైత్ర శు॥ దశమి రా॥ 2-26 పునర్వసు ఉ. 7-30 సా. వ. 4-32 మొ: 6-20 వరకు

(శాలివాహన శకము: 5-1-1883)

26-3-1961 ఆదివారము

శ్లో॥ సం॥ చైత్ర శు॥ ఏకాదశి రా. 4-59 పుష్యమి ఉ. 10-35 రా.వ. 12-58 మొ: 2-46 వరకు

(శాలివాహన శకము 6-1-1883)

27-3-1961 సోమవారం

"ఉత్తమ కులజుడు సుగుణా యత్తుడు సన్నేహ మతియు నగు మిత్త్రునకుం జిత్త మెలర్పు తెఱంగునఁ బొత్తు మనఁగ వలయు శుభము బొంద వలసినన్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

25 మార్చి 1961

శనివారము

ఇండియా ఆఫీసు గ్రంథాలయము

లండన్ నగరములో ఇంగ్లండు ప్రభుత్వ స్వాధీనమున భారత దేశానికి సంబంధించిన ఉత్తమ గ్రంథాలయ మొకటి కలదు. ఈ గ్రంథాలయములో అమూల్యములైన గ్రంథాలు, రికార్డులు అనేకము కలవు. భారత దేశము ఇంగ్లండు ప్రభుత్వ పరిపాలనలో నున్నప్పుడు ఈ గ్రంథాలయము యేర్పాటు చేయబడియుండెను. ఇంగ్లండు ప్రభుత్వములో ఆ కాలమున భారత పరిపాలనా వ్యవహారాలకొరకొక ప్రత్యేక కార్యదర్శి యుండెడివాడు. ఆ కార్యదర్శి కార్యాలయానికి అనుబంధముగా యీ గ్రంథాలయము అభివృద్ధి చేయబడినది. భారత దేశానికి స్వాతంత్రము వచ్చిన తరువాత యీ గ్రంథాలయము భారత ప్రభుత్వానికి అప్పగించవలసి యుండెను. కాని అట్లు జరుగలేదు. సాధ్యమైనంత త్వరగా యీ గ్రంథాలయమును భారతదేశానికితరలించుటకొరకు కావలసిన కృషిని భారత ప్రభుత్వము చేయవలసి యుండును. ఈ కృషి యిప్పటివరకు కొంత జరిగినది కాని యీనాటివరకు అందువలన సత్ఫలితాలు యేమియును కలుగలేదు.

భారతదేశముస్వాతంత్ర్యము పొందిన తరువాత కొన్ని సంవత్సరాలవరకు యీ గ్రంథాలయమును గూర్చి శ్రద్ధతీసికొనుట జరుగలేదు. పార్లమెంటులో ఈ వారము యీ విషయమై చర్చ జరిగిన సందర్భమున సాంస్కృతిక వ్యవహారాల మంత్రిగారు గావించిన యొక ప్రకటన ప్రకారము 1955వ సంవత్సరమున అనగా స్వాతంత్ర్యము వచ్చిన తరువాత యెనిమిది సంవత్సరాల అనంతరము యీ గ్రంథాలయము అప్పగింత విషయమై ఇంగ్లండు ప్రభుత్వముతో సంప్రదింపులు ప్రారంభమైనట్లు తెలియుచున్నది. ఇప్పటికి యీ సంప్రదింపులు ప్రారంభమై ఆరు సంవత్సరాలు గడచిపోవుచున్నప్పటికిని యీ సమస్య పరిష్కారముగాకపోవుట శోచనీయము. నిజానికి యీ గ్రంథాలయము భారతదేశము యొక్క ఆస్తియై యున్నది. ఏవిధముగా జూచినప్పటికినీయీ గ్రంథాలయముమీద ఇంగ్లండుకు యెటువంటి అధికారము లేదను సత్యమును సాంస్కృతిక వ్యవహారాల మంత్రి సమంజసముగా ఉద్ఘాటించినారు. ఈ విషయమై ప్రస్తుత కామన్వెల్తు కార్యదర్శిగారి వైఖరిలో సానుభూతి సహకారములు కనుపించుచున్నవని సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయున్ కబీరు గారు తెలియచేసినారు. అందుచేత సాధ్యమైనంతత్వరగా యీ సమస్యను పరిష్కరింపజేయుటకు మంత్రిగారు ప్రయత్నించి కృతకృత్యులు కాగలరని ఆశించుచున్నాము.

ఈ గ్రంథాలయములో పాకిస్థాన్ భాగము కూడ కలదని హుమాయున్ కబీరు గారు తెలిపినారు. దేశవిభజనకు అంగీకరించి, అన్నింటిలోను పాకిస్థానుకు భాగము లభింపజేయుట యిప్పటివరకు జరిగినది. అందుచేత యీ గ్రంథాలయములో పాకిస్థాన్‌కు యీయవలసిన వంతునుయిచ్చుటకు సంకోచించవలసిన ఆవశ్యకత లేదు. ఈ గ్రంథాలయములో నూటికి నదునేడు వంతుల పైచిలుకు భాగము పాకిస్థాన్‌కు యీయవలసి యుండును. ఈ భాగమునకు సంబంధించిన ఫొటో ప్రతులను తీసికొని భారతప్రభుత్వము తన యొక్క నూటికి యెనుబది మూడు వంతుల గ్రంథాలయ విభాగములో యీ ఫొటోప్రతులను చేర్చి, యీ గ్రంథాలయమును భారతదేశానికి తరలించుకొనవలసి యుండును. భారత దేశ గ్రంథాలయ భాగము యొక్క ఫొటో ప్రతులను అవసరమైనచో పాకిస్థాన్‌కు యీయవచ్చును. అంతేకాదు మొత్తము గ్రంథాలయము యొక్క ఫొటో ప్రతులను ఇంగ్లండు ప్రభుత్వానికి యిచ్చుటలో గూడ అభ్యంతరము ఉండరాదు. ఈ విధముగా యీ సమస్య పరిష్కారముకాగల అవకాశము కనుపించుచున్నది.

ఈ సందర్భమున సాంస్కృతిక వ్యవహారాల మంత్రి మిస్టర్ హుమాయున్ కబీర్ గావించుచున్న ప్రకటనలలో పరస్పర విరుద్ధత గోచరించుచున్నది. కొంతకాలముక్రింద వీరు ఇంగ్లండు వెళ్ళినప్పుడు యీ సమస్య యించుమించుగా పరిష్కారమైనదని బహిరంగ ప్రకటన గావించినట్లు మాకు జ్ఞాపకము. ప్రస్తుతము మంత్రి గారు గావించిన ప్రకటనలో యీ సమస్య పరిష్కారమగుటకు మరికొన్ని సంవత్సరాలు పట్టగలదనియు, ప్రస్తుతము జరుగుచున్న సంప్రదింపులలో ఆశాకిరణము కనుపించుచున్నదనియు చెప్పినారు. ఇంతకుమించిన వివరాలు మంత్రిగారు యేమియును తెలియజేయుటకు నిరాకరించినారు. మొత్తముమీద యీ విషయమై కొంతకాలము నుండి మంత్రిగారు గావించుచున్న ప్రకటనలు తృప్తికరముగా లేవు. గత ఐదు సంవత్సరాలుగా సమస్యకు విచారించి ప్రయోజనము లేదు. ఈ సమస్యను త్వరలో పరిష్కరించి యీ గ్రంథాలయమును మన దేశానికి తెప్పించుకొను ప్రయత్నము విజయవంతముగాను, శీఘ్రముగాను జరుగగలదని ఆశించుచున్నాము.

క్రీనీడలు

సామాన్యుని సరదాలు

★

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ దేశాయి ఈ మధ్య అద్భుతమైన రహస్యాన్ని కనిపెట్టారు. సామాన్య మానవుడంటే ఎవరో ఆతను కనుగొన్నారు. జాతికి పెన్నెముక అయిన సామాన్య మానవుని కనుగొనడం సాధారణమైన విషయం కాదు. ప్రజల్లో ఎన్నో తెగలు వర్గాలు ఉంటాయి. వాటినుండి విడదీసి సామాన్య మానవుని పసిగట్టడం ఆతనిపై 1931 - 62 బడ్జెటులో ప్రతిపాదింపబడిన అనేకమైన పన్నులభారం పడకుండా చూడటం అంతటివానికే సాధ్యమైంది కాని సాధారణ హేమాహేమీలకు అవుతుందా?

భారతదేశంలో అతి బలీయమైనశక్తి అగు సామాన్య మానవుల మూపులపై అదనపు పన్నుల మోపులు పడకుండా మురార్జీ తమ బడ్జెట్ రచనా నైపుణ్యాన్ని ప్రదర్శించి పార్లమెంటు సభ్యులు మరియు ప్రజల ప్రశంసలకు పాత్రులయి తళతళ అనిపించుకున్నారని మన మంతా ఎరుగుదుం! ప్రభుత్వాన్ని మన పంచవర్ష ప్రణాళికలను నడుపడానికి ఆర్థిక రంగంలో ఇంతగా కసరత్ చేయగలుగడం మరో మరో మంత్రికి సాధ్యమయ్యే పని గాదు.

మురార్జీభాయ్ దృష్టిలో సామాన్య మానవుడంటే ఎవరు? ఆదర్శ పౌరుడు, నూటికి నూరుపాళ్ళు మన సంస్కృతి నాగరికతలు మూర్తీభవించిన భారతీయుడు. అతి నిరాడంబరమైన సామాన్య జీవితాన్ని గడుపుతూ ఉన్నతమూ ఉదాత్తమైన ఆలోచనలూ ఆశయాలతో విహరించేసాధారణుడు. మన సామాన్య మానవునికి కాఫీ, టీ అంటే గిట్టవు. వాటిసేవనను విలాసంగా దండగమారి ఖర్చుగా భావిస్తాడు. అవి కేవలం విదేశాలకు ఎగుమతి చేయాల్సిన సరుకులని వాటివల్ల వచ్చే విదేశీ మారక ద్రవ్యం విదేశాలమండి ఆర్థిక సహాయాన్ని సంపాదించడానికి మన మంత్రుల విమాన విహారాలకు కావాలని ఆతనికి తెలుసు. మన దేశానికి వచ్చే విదేశీ అతిథుల ఆదరించడానికి ఇట్టి పొదుపు చర్యలు అవసరం.

సామాన్య మానవుడికి పొగత్రాగరాదని ఏనాడో తెలుసు. మద్యనిషేధం, దుబారా ఖర్చు నిషేధం లాంటి వివిధ నిషేధపు పద్దుల్లో ప్రభుత్వం ఏనాడో చుట్టా, బీడీ సిగరెట్‌ల వేర్పాట్లు ఉండెనని ఈ నాటైనా వానిని అందని వస్తువులుగా చేయగలుగుతున్నందుకు సంతోషిస్తున్నాడు సామాన్య మానవుడు! పొగత్రాగడం ఆతని దృష్టిలో దేశవిద్రోహాకర చర్య. సిగరెట్లు, చుట్టలు, పొగాకులాంటి ఊపిరి తిత్తులకు కేన్సర్ వ్యాధి పుట్టించే సామగ్రిని కొనడం, అమ్మడం వానిపై లాభాల గడించడం వేరు విషయం లేండి. అదంతా వ్యాపారం క్రిందికి వస్తుంది. వ్యాపారమంటే బంగారు గుడ్లు పొదగడమన్నమాట. అందువల్ల ప్రభుత్వానికి పంచవర్ష ప్రణాళికలకు ధనవర్షం కురుస్తుంది.

సామాన్యుడు విడెము వేయరాదు. "తమలము వేయని నోరును" అని సుమతిశతకకారునిపద్యం అసామాన్యులను ఉద్దేశించి వ్రాయబడిందని గమనింప ప్రార్థన. ఒకవేళ ఖర్మం చాలక తమలపాకును, పోకలను వాడాల్సివస్తే దేశవాళీ పోకలనే వాడుకోవాలి, వాని ధర సంగతి వేరు విషయం లేండి. ఇదే విధంగా సామాన్యుడు మంచిరకం కిరసనాయిలు వాడరాదు. తక్కువ వెల్తురును ఎక్కువ పొగను వెళ్ళగ్రక్కే ఎర్ర కిరసనాయిలునే కొనుక్కోవాలినుమండి! లేకుంటే అతని సాధారణత్వం మంటగలసిపోదూ! ఇంకా ఇట్టివే సామాన్యుని లక్షణాలు అతను చేయవలసినవి చేయగూడనివి ఏమిటో ఒక లక్షు టీకాటిప్పణిని కేంద్రఆర్థిక మంత్రాంగం నియమించిన ప్రత్యేక కమిటీ సిద్ధంచేస్తున్నదని రూఢియైనవార్త!

గత పదిసంవత్సరాలనుండి మన ప్రభుత్వం ఏకలిగిన పట్టువిడువకుండా సృష్టించుచున్న పంచవర్ష ప్రణాళికల మేరకు సృష్టించబోయే నూతన సాంఘిక ఆర్థిక వ్యవస్థలో సామాన్య మానవుడు టీ, కిళ్ళీ, సిగరెట్‌పై వ్యామోహాన్ని వీడాలి (అహంకార మమకారాలు సామాన్యునికి బద్ధశత్రువులుకదటండి) ఈ శుచ్ఛమైన టీ, కిళ్ళీ, సిగరెట్‌లకంటే మన భారతదేశపుగౌరవప్రతిష్ఠలుపంచవర్ష ప్రణాళికలు ప్రధానం కావటండి.

తరతరాలుగా ఆధ్యాత్మిక తత్వాన్ని మనం జీర్ణించుకున్నా ఏది అవసరమో? ఏది విలాసమో? మనం తెలుసుకోలేకపోయాం నేటివరకు. మన మురార్జీభాయి మన కండ్లు తెరచి చెవులు మడచి ప్రజలకు చెప్పవలసిన అవసరం లేకుండా అతి చాకచక్యంగా క్రొత్తపన్నుల వేయడం ద్వారా ఉన్న వానిని పెంచడంద్వారా పాపాన్ని గరుపుతున్నారు. చుట్టా, కిళ్ళీ, సిగరెట్ అ వ్యసనం మనకెందుకు? ఈమూడూ మన జాతీయఅస్తిత్వానికే ప్రమాదకారులు అన్న విషయం ఎవరైనా గమనించారా? ఎక్కువగా పోకలను ఎందుకు వాడాలి. ఈ నెమరువేసే తత్వం బంతులు లక్షణం కాదుటండి. ఈ అభారతీయమైన అలవాట్లను నేటికైనా పన్నులనే పదునైన ఆయుధాలచే మురార్జీభాయి సంహరిస్తున్నందుకు మన మంతా ఎంతో ఋణపడిఉన్నాం. వచ్చే ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేసి వీరిని గెలిపించడం ద్వారా ప్రజలు తమ కృతజ్ఞతను వ్యక్తం చేయాలి.

మీరు సిసలైన భారతీయులైతే, పంచవర్ష ప్రణాళికల విజయాన్ని ఆకాంక్షించేవారయితే, సోషలిజంలోను, సంకీర్ణ ఆర్థిక వ్యవస్థలోను మీకు విశ్వాసం ఉంటే అసామాన్యమైన అలవాట్లను విసర్జించివేస్తారు. సామాన్యులు తమ సేవకై అధికారంలోగల ప్రజాప్రతినిధులకు ఇతోధిక సౌకర్యాల కల్పించాల్సి ఉన్నది. అప్పుడే వారు సమర్థంగా సామాన్యుల సేవ చేయగలుగుతారు. సామాన్యులకు సేవచేయడానికై విమానాలు ఎయిర్ కండిషన్డు స్పెషల్ ట్రయిన్లలో ప్రయాణించడం అవసరం. అతి భారమైన ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలకుగాను ఇట్టి సౌకర్యాలు ప్రజా ప్రతినిధులకు కల్పించడం సామాన్యుని కర్తవ్యం. సామాన్యుడు జాతిప్రయోజనాల దృష్ట్యా అతిగా త్యాగం చేయాలి. అప్పుడే కాని దేశం బాగుపడదు.

దేశమంటే ధనికులుచా? కాదు కాదు సామాన్యులది. సామాన్యుని ఉద్ధరించడానికే నిరంతరం కృషి జరుగుతున్నది. ఐనప్పుడు సామాన్యుడు ఎక్కువ పన్నులు చెల్లించకపోతే ఇంకెవరు చెల్లించాలి. సామాన్యుడు అధిక త్యాగాలు చేయకపోతే మరెవరు చేయాలి. ఈ సత్యాన్ని ఒంటికీర్ణించుకోవడం అవసరం. ధరలు పెరగాయనడం, పన్నులభారం సహించలేమనడం పెరుగుతున్న మన జీవన స్థాయికి మన దేశభక్తికి సిగ్గుచేటు.

[సీహెచ్]

శ్రీ మూల్పూరు సుబ్రహ్మణ్యశాస్త్రులవారిషష్ట్యబ్దపూర్తి వేడుక

తెనాలి, మార్చి 24

వ్యాకరణ వేదాంత విద్యా విశారదులు బ్రహ్మవిద్యా రసిక భాగవత తత్వార్థ ప్రకాశక మహోపాధ్యాయ పౌరాణిక రత్నేత్యాది బిరుదాంకితులు అయిన శ్రీ మూలపూరు సుబ్రహ్మణ్యశాస్త్రుల వారికి యిక్కడ తాలూకా హైస్కూలు ఆవరణలో ఈనెల 4, 5 తేదీలలో షష్ట్యబ్ది ఉత్సవములు మహావైభవంగా జరిగినవి. ఈ రెండురోజులలోనుఉదయము సాయంత్రములందు జరిగినసభలకు శ్రీవిద్యాశంకర భారతీ స్వామివారు, శ్రీ బులుసు అప్పన్నశాస్త్రి, శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీమల్లాప్రగడ సుబ్బరామశాస్త్రి ప్రభృతులు అధ్యక్షత వహించారు. స్వస్తివాచకాదులతో ఉత్సవసభలు ప్రారంభమయినవి. శ్రీ నారాయణభట్ల కృష్ణమూర్తిశాస్త్రి ఆహ్వాన సంఘం తరపున యీ సందర్భంలో పాల్గొనవచ్చిన ప్రముఖులకు స్వాగత పత్రాలు అందచేశారు.

శ్రీ మూల్పూరు సుబ్రహ్మణ్యశాస్త్రులవారికి ఆంధ్ర గీర్వాణభాషలలో గర్వపద్యాది సన్మాన పత్రములు అందజేయబడినవి. శ్రీ పళ్ళెపూర్ణ పరిజ్ఞాచార్యులు, శ్రీ బులుసుఅప్పన్నశాస్త్రి ప్రభృతులు ఆయనకుసంయుక్తముగా నూతన వస్త్రములతో రు.511రూలు బహూకరించారు. శ్రీ గుంటూరు రాజేశ్వరరావు వందన సమర్పణతో కార్యక్రమాలు ముగిసినవి.

శ్రీరామనవమి-శ్రీహనుమాన్ జయంతి ప్రత్యేక మహోత్సవాలు

హైద్రాబాదు, మార్చి 24

స్వస్తి శ్రీ ప్లవనామ సంవత్సర చైత్రశుద్ధ నవమి (25-3-61) నుండి త్రైత్రిపౌర్ణమి(3-4-61) వరకు చిక్కడపల్లి నగరము (చిక్కడపల్లి పశ్చిమము) నందలి శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానమువద్ద మారుతి భక్తసంఘం ఆధ్వర్యాన "శ్రీరామనవమి-శ్రీ హనుమాన్ జయంతి" సప్తాహ మహోత్సవములు జరుపబడును. ఇందు ఆధ్యాత్మిక, సాంస్కృతికాది అనేక కార్యక్రమములను, అనంతరము బీదలకు అన్నదానమును ఉండగలవు.

25వ తేదీ సాయంత్రం మేయర్ శ్రీవేదప్రకాశ్ దుసాజ్ అధ్యక్షతన జరిగేసభలో శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, కె. వి. నరసింహాచార్యులు, శ్రీ ఆలూరి వెంకటరామారావు పాల్గొనిస్తారు. రాత్రికి "సీతాకల్యాణము" హరికథ శ్రీ వేలూరి నరసింహాచార్యులచే చెప్పబడుతుంది

ఆదివారం సాయంత్రం ప్రహ్లాద చరిత్రమునుగూర్చి శ్రీ నారాయణభట్ల కృష్ణమూర్తిశాస్త్రిఉపన్యసిస్తారు. రాత్రి కుమారివిజయకుమారిఅండ్ బేబి కృష్ణకుమారి నృత్య ప్రదర్శనలిస్తారు సోమవారము "అఖండ నామ సంకీర్తనము" జరుగుతుంది.

శ్రీరామనవమి ఉత్సవములు

నారద్ అలీబేగ్ చావుని సమీపమున ఉప్పరగూడెం శ్రీరామ దేవాలయంలో యీ నెల 25వ తేదీ శనివారమునుంచి 30వతేదీ గురువారము వరకు శ్రీ సీతారామ కల్యాణ ఉత్సవములు జరుగుతవి. నిత్యము రెండు పూటలఅర్చనానామసంకీర్తనాది కార్యక్రమాలు నిర్వహించబడుతవి.

శ్రీరామనవమి ఉత్సవాలు

శ్రీరామ కళాసమితి ఆధ్వర్యాన యీ నెల 25వ తేదీ మధ్యాహ్నమునర్వసు నక్షత్ర యుక్త అభిజిన్ముహూర్తమున, చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయమునకు ఎదురుగాయున్న శ్రీ బెజగం పాపయ్యగారి ధర్మశాలమీద శ్రీ సీతారామ కల్యాణమహోత్సవములు జరుపబడును. ఈ ఉత్సవములు 30వ తేదీవరకు నిర్వహింపబడుతాయి.

ప్రతిదినము ప్రభాత సేవ, ఉదయము సాయంత్రము శ్రీ స్వామివారి సుప్రభాత నామార్చనము, పంచకట్టులు, అంగపూజ సేవ, మధ్యాహ్నము శ్రీమద్భాగవత్తి రామాయణ పారాయణము, కుంకుమార్చన, హారతి, త్రికాల తీర్థప్రసాద సంసేవనాది సమస్త ఉపచారములు జరుపబడును. ప్రతిదినము సాయంత్రము సంగీత కచ్చేరీలు, హరికథలు, బుర్రకథలు, రకరకమైన మ్మేళనములు మున్నగు కార్యక్రమములుగూడజరుగును

శనివారంరాత్రి గం॥ 7-0 లకు కుమారి మండపాటి దేవి గాత్ర కచేరి జరుగుతుంది. శ్రీ మండపాటి రామశర్మ వయొలిన్, శ్రీ యస్. వెంకట్రామశర్మ మృదంగము, తర్వాత "సీతాకల్యాణము" హరికథా సుధాధర శ్రీ మల్లోజు సుబ్రహ్మణ్య భాగవతారు హరికథ చెబుతారు

ఆదివారము రాత్రి గం॥ 7-30 లకు సంగీత విద్వాన్ శ్రీ వి. లక్ష్మీనారాయణ గాత్రకచేరి జరుగుతుంది.

సోమవారము రాత్రి గం॥ 7-30 లకు శ్రీ మండపాటి రామశర్మగారి వేణుగానం జరుగుతుంది.

న్యూ జనగర్ బజారులో

న్యూజనగర్ బజారులో శ్రీరామ భక్తసమాజము ఆధ్వర్యాన సీతారామ కల్యాణోత్సవాలు యీ నెల 25 నుండి జరుగుతాయి.

ఉదయం శ్రీసుదామాయణపురాణ కాలక్షేపం, పేరాయణం, సహస్రనామార్చన, శ్రీ సీతారామ కల్యాణం జరుగుతవి.

రాత్రి శ్రీ నూకల చినసత్యనారాయణ పాటకచేరి చేసిన తర్వాత శ్రీ ముట్నూరి కృష్ణారావు శర్మచే పౌర్ణమీకల్యాణం వారికథా కాలక్షేపం చేయబడుతుంది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సాంకేతిక విద్యాశాఖ

(వృత్తిపనివారికి శిక్షణా పథకం-ప్రవేశాలు-మే, 1961

వృత్తిపనివారి శిక్షణా పథకం క్రింద దిగువ పేర్కొన్న పారిశ్రామిక శిక్షణా సంస్థలలో వివిధ సాంకేతిక వృత్తులలో శిక్షణ పొందటానికి దరఖాస్తులు కోరబడుతున్నై.

ఆంధ్ర ప్రాంతం

1. పారిశ్రామిక శిక్షణా సంస్థ, కాకినాడ
   1. మెకానిక్‌లు (మోటారు); 2. మెకానిక్‌లు (ఇన్‌స్ట్రుమెంట్స్) 3. ఎలక్ట్రీషియన్లు; 4. మెకానిక్‌లు (రేడియో); 5. డ్రాఫ్ట్సుమెన్ (సివిల్); 6. టర్నర్లు; 7. ఫిట్టర్లు; 8. వడ్రంగులు, 9. వెల్డర్లు (గాస్, ఎలక్ట్రిక్)
2. పారిశ్రామిక శిక్షణా సంస్థ, వుయ్యూరు.
   1. డ్రాఫ్ట్సుమెన్ (సివిల్); 2. ఎలక్ట్రీషియన్లు; 3. వడ్రంగులు; 4. ఫిట్టర్లు; 5 టర్నర్లు; 6. యంత్రాల నిపుణులు; 7 మౌల్డర్లు; 8. వెల్డర్లు (గాస్, ఎలక్ట్రిక్)
3. పారిశ్రామిక శిక్షణా సంస్థ, అనంతపురం
   1. ఎలక్ట్రీషియన్లు, 2. కమ్మర్లు, 3. యంత్రాల నిపుణులు, 4. ఫిట్టర్లు 5. టర్నర్లు, 6. మౌల్డర్లు, 7. మెకానిక్‌లు (మోటారు) 8. వెల్డర్లు (గాస్, ఎలక్ట్రిక్)
4. పారిశ్రామిక శిక్షణా సంస్థ, నెల్లూరు
   1. ఎలక్ట్రీషియన్లు, 2. డ్రాఫ్ట్సుమెన్ (సివిల్), 3. ఫిట్టర్లు, 4. టర్నర్లు 5. వెల్డర్లు (గాస్, ఎలక్ట్రిక్) 6. యంత్రాల నిపుణులు, 7. వడ్రంగులు.
5. పారిశ్రామిక శిక్షణా సంస్థ, విశాఖపట్నం
   1. లైన్‌మెన్ అండ్ వైర్‌మెన్, 2. మౌల్డర్లు, 3. టర్నర్లు, 4. ఫిట్టర్లు 5. వడ్రంగులు, 6. ప్లంబర్లు, 7. పాటరన్ మేకర్లు, 8. యంత్రాల నిపుణులు 9. షీట్ మెటల్ వర్కర్లు, 10. వెల్డర్లు (గాస్, ఎలక్ట్రిక్)
6. ఆంధ్ర జాతీయ కళాశాల పారిశ్రామిక పాఠశాల, మచిలీపట్నం,
   (ప్రభుత్వ సహాయంతో నడుపుతున్న ప్రయివేటు సంస్థ)
   1. డ్రాఫ్ట్సుమెన్ (మెకానికల్), 2. వెల్డర్లు (గాస్, ఎలక్ట్రిక్) 3. ఫిట్టర్లు

తెలంగాణా ప్రాంతం

7. పారిశ్రామిక శిక్షణా సంస్థ మల్లేపల్లి, హైదరాబాదు
   1. ఎలక్ట్రీషియన్లు, 2. మెకానిక్‌లు (మోటారు), 3. మెకానిక్‌లు (రేడియో) 4. మెకానిక్‌లు (ఐ. సి. ఇంజన్లు). 5. ఫిట్టర్లు, 6. టర్నర్లు 7. మౌల్డర్లు 8. యంత్రాల నిపుణులు, 9. షీట్ మెటల్ వర్కర్లు. 10. ఎలక్ట్రోప్లేటర్లు 11. లైన్‌మెన్ అండ్ వైర్‌మెన్, 12. వడ్రంగులు, 13. కమ్మరులు, 14. ప్లంబర్లు, 15. వెల్డర్లు (గాస్ అండ్ ఎలక్ట్రిక్)
8. పారిశ్రామిక శిక్షణా సంస్థ, నిజామాబాదు
   1. డ్రాఫ్ట్సుమెన్ (సివిల్), 2. డ్రాఫ్ట్సుమెన్ (మెకానికల్), 3. ఫిట్టర్లు, 4. టర్నర్లు, 5. ఎలక్ట్రీషియన్లు, 6. లైన్‌మెన్ అండ్ వైర్‌మెన్, 7. కమ్మరులు, 8. యంత్రాల నిపుణులు, 9. వడ్రంగులు.
9. పారిశ్రామిక శిక్షణా సంస్థ, వరంగల్
   1. డ్రాఫ్ట్సుమెన్ (సివిల్), 2. వడ్రంగులు, 3. టర్నర్లు, 4. కమ్మరులు 5. ఫిట్టర్లు, 6. మౌల్డర్లు.
10. ప్రభుత్వ పాలీటెక్నిక్, హైదరాబాదు
    1. డ్రాఫ్ట్సుమెన్ (సివిల్)
11. అల్లాద్దీన్ సాంకేతిక శిక్షణా సంస్థ, బొగ్గులకుంట, హైదరాబాదు,
    (ప్రభుత్వ సహాయంతో నడుపుతున్న ప్రయివేటు సంస్థ)
    1. మెకానిక్‌లు (మోటారు), 2. ఫిట్టర్లు, 3 టర్నర్లు, 4. వడ్రంగులు 5. ఎలక్ట్రీషియన్లు 6. కమ్మరులు.

శిక్షణ-వయస్సు:

వర్క్షాపులున్న ఫ్యాక్టరీలలో ఆరునెలల నిర్బంధ శిక్షణతోపాటు మొత్తము యీ సాంకేతిక వృత్తుల శిక్షణ గడువు రెండేండ్లు. అభ్యర్థులు 1961 మే 1 నాటికి 18 నుండి 25 సంవత్సరాల వయస్సు [illegible] మితితో సంబంధము లేకుండా ఇతర యోగ్యతలు కలిగి వుంటే శిక్షణకు రాష్ట్రములో నివసిస్తున్న మాజీ సైనికులు అర్హులు. షెడ్యూల్డు కులాలు, తెగల వారికి గరిష్ఠ వయః పరిమితి మే 1 నాటికి 25 సంవత్సరాలు. ఈ రెండు తరగతుల వారికి సీట్ల కేటాయింపు వరుసగా 12 1/2, 5 శాతము.

యోగ్యతలు:

సివిల్, మెకానికల్ డ్రాఫ్ట్సుమెన్‌లకూ, ఎలక్ట్రీషియన్లు, రేడియో, ఇన్‌స్ట్రుమెంట్స్ మెకానిక్‌లకూ దరఖాస్తులు పెట్టుకోగోరేవారు ఎస్. ఎస్. ఎల్. సి. లేదా హెచ్. ఎస్. సి. లేక మెట్రిక్యులేషను లేదా దానితో సమానమైన పరీక్షలో లెక్కలతో ఉత్తీర్ణులై ఉండాలి. ఇతర వృత్తులకు పై పరీక్షకంటె రెండు తరగతులు తక్కువ వరకు చదివి వుండాలి.

గరిష్ఠ వయః పరిమితి, విద్యాయోగ్యతలు వారి పరిస్థితినిబట్టి కొందరికి సడలించే అవకాశం ఉంది. అన్నికోర్సులలోనూ స్త్రీలు, పురుషులు చేరవచ్చు.

ఉపకార వేతనాలు:

శిక్షణ ఉచితము. శిక్షణ పొందేవారిలో మూడవ వంతు మందికి నెలకు రు. 25/- చొప్పున ఉపకార వేతనాలు ఇవ్వబడుతై. ఇందులో 12 1/2 శాతం షెడ్యూల్డు కులాలు, 5 శాతము షెడ్యూల్డు తెగలవారికి ఇవ్వటము జరుగుతుంది.

మాజీ సైనికోద్యోగులైన శిక్షితులకు నెలకు రు. 40/- చొప్పున, వారి సంతానానికైతే నెలకు రు. 25/- చొప్పున యుద్ధానంతర పునరుద్ధరణ నిధి నుండి యిస్తారు.

నిర్ణీత దరఖాస్తుల ఫారాలు ఆయాసంస్థల అధిపతులనుంచి లభిస్తాయి. స్వయముగా వెళ్ళి తెచ్చుకోవచ్చు లేదా 15న. పైసల పోస్టల్ స్టాంపు అంటించిన కవరుపై స్వచిరునామా వ్రాసి దానితోపాటు ఫారముకోసము దరఖాస్తు పంపుకొని గాని పొందవచ్చు. పూర్తిచేసిన దరఖాస్తులు ఎక్కడైతే చేరదలచారో నేరుగా ఆసంస్థ అధిపతికి మాత్రమే పంపాలి.

వయసు,విద్యాయోగ్యతలను రుజువుపరచే అసలు పత్రాలను ఇంటర్వ్యూ సమయమందు సమర్పించాలి. ఇంటర్వ్యూ తేదీని ఆయాసంస్థల అధిపతులే తెలియ జేస్తారు.

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

హైద్రాబాదు. 25 - 3 - 1961 శనివారం

మరుగుపడిన మాణిక్యాలు

15

ఏదుట్ల శేషాచలుడు

గద్వాల సంస్థానాధీశ్వరు లాంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ వారికిచ్చిన యమూల్య గ్రంథములందు జగన్నాటక మొకటి. ఈ మహాకావ్యమునకు కర్త యేదుట్ల శేషాచలుడు. అయ్యగారి గరుడాచల కవిని గూర్చి వ్రాసినప్పుడాతడు పూర్వకవి స్తుతిలో మురారిని స్మరించిన సందర్భమున జగన్నాటక మనుమాట ప్రసక్తి వచ్చియుండెను. జగన్నాటకమనునది మనకు లభించని మురారి రచనములందొకటియై యుండునని యూహించితిని. కాని నాయూహ నిజమైనదికాదు. శేషాచలుడు రచించినది ఆంధ్రీకరణముగాదు. ఇది యీతని స్వతంత్రకావ్యమే. అనువాదమైనచో నీతడు తాననువాదము చేసినట్లు చెప్పుకొనవలెనుగదా అట్టి ప్రసక్తి యేమియు నీ గ్రంథమున కానరాదు.

శేషాచలుడు సంగీత సాహిత్య భరతశాస్త్రాది సకల కళాప్రవీణుడు. కౌండిన్య సగోత్రుడు, చెన్నయ పండితుని పౌత్రుడు మరియు నాగేశ్వరి (నాగభూషణ)పండితుని పుత్రుడు. వనపర్తిసంస్థానములో, వనపర్తి చెంతగల ఖిల్లా గణపుర నివాసి. ఈతని పూర్వీకులు ఏదుట్లనుండి ఖిల్లాగణపురమునకు వచ్చియుందురు. కనుకనే వీరి యింటి పేరు ఏదుట్ల వారైనది. ఏదుట్ల గ్రామము జట్రపోలు సంస్థానములోనిది. పూర్వకవి స్తుతిలో నీతడు పింగళి సూరనార్యునికూడ స్మరించుటచే నీతడు సూరనార్యుని తరువాత నున్నవాడనుట నిశ్చయము.

ఈ తాళపత్ర గ్రంథమున రెండు కృతులున్నవి. మొదటిది జగన్నాటకమను నైదాశ్వాసముల కావ్యము ౧౫౦ కమ్మలందున్నది. ఆటు తరువాత బారిగడ్పుల నృసింహ శతకమను మరియొక కృతియున్నది. బారిగడ్పుల నృసింహస్వామి సింగపట్టణమునున్న జట్రపోలు సంస్థానాధీశ్వరుల యిలవేలుపు. ఈ వైదుషుడు గూర్చి ఆనివరకు బారిగడుపుల ధర్మయామాత్యుని గూర్చి వ్రాసిన వ్యాసమందును, శేషభట్టరు సింగరాచార్యులగూర్చి వ్రాసిన వ్యాసమందును, కొలదిగ ప్రస్తావించి యుంటిని. శేషాచలుని పైరెండు కృతులును నొకే తాళపత్ర గ్రంథమందుండుటచే నిది మూలప్రతి గాబోలునని నాయూహ. ఈ గ్రంథము మిక్కిలి జీర్ణావస్థలో నున్నది. చాల భాగము శిథిలమై పోయినది.

జగన్నాటకము ప్రారంభమునగల పద్యము

కా॥ శ్రీ సీతాస్తనమండలంబున పర శ్రీ గంధమున్ బూసి (సా)
భ్యాసంబౌ తన విశ్వరూపము కడున్ భద్రంబుగా వ్రాసి యో
హోసాధ్వీ (బ)హు భారమయ్యెనని నశోక్తుల్ పచారింపుచున్
హాస్కీడులు నల్ప రాఘవుడు కృత్యాదిన్ కృపన్ బోర్వుతన్.

రెండవ పద్యమున సీతాదేవిని, మూడు నాల్గు పద్యములందు శివ పార్వతులను, ఐదు ఆరు పద్యములందు బ్రహ్మ సరస్వతులను, ఏడు ఎనిమిది పద్యములందు విఘ్నేశ్వరుని, తొమ్మిదవ పద్యమున హనుమంతుని, పదియవ పద్యమున నవనంతుని, పదునొకండవ పద్యమున నవగ్రహములను, పండ్రెండవ పద్యమున నష్టదిక్పాలురను, పదిమూడవ పద్యమున గురుదేవుని, పదునాల్గవ పద్యమున మునిజనమును, పదునేనవ పద్యమున ధ్రువుని స్తుతించినాడు. ఈ దేవతాదిక స్తోత్ర పద్ధతియం దితడొక క్రొత్త విధానమవలంబించినట్లు తెలియుచున్నది. నవగ్రహములను, అష్టదిక్పాలురగల 45 గురు మునులను, ధ్రువుని పూర్వాంధ్ర కవులు స్తుతించి యుండలేదు. ఈ స్తోత్రాదిక మీతని కావ్యార్థమునకు సూచికగా భావింపవలెను. ఆంజనేయ స్తోత్రమిట్లున్నది.

సీ॥ ఏ మహాసత్త్వుండు రామ కార్యంబున గిరుతెల్ల నవ్వన గిల్లలాడె
ఏ బల ప్రఖ్యాతు డేడువారానులు కాల్వలరీతి ల ఘనము జేసె
ఏ సింహ విక్రముండేలిమి రక్షః కుంజరాళి నీగలరీతి నణచి పుచ్చె
ఏ మహా సమకాయు డింద్రారి ఖండించు వేళ తారలు కట్టిపేల రెరగె
దారగిరి చాలన క్రియా దక్షశక్తి
పాత సౌమిత్రి జీవమే ప్రభుడొసంగె
నట్టి గుణవంతు ధీమంతు నధిక శాంతు
ప్రకట జయవంతు హనుమంతు బ్రస్తుతింతు. (గ)

దేవతా స్తోత్రము తరువాత పూర్వకవు లందరివలె నీతడుగూడ సుకవి ప్రశంసయు, కుకవి నిందయు చేసినాడు, ఆటుపైన తన వంశావతారమును చెప్పుకొనినాడు. గురుస్తోత్ర సందర్భమున తన గురువు పేరు సూచింపలేదు. కేవలము గురుదేవుడనినాడు.

గీ॥ అమర మంత్రోపదేశంబు విమలతయును
పుణ్యజన వర్ధనంబును బుధ సమీప
వర్తనము కావ్య చింత యవ్యయ నివాస
మదరు శ్రీ గురుదేవునే నభినుతింతు

గురువు పేరు కడతోక్తిగా చెప్పబడకుండుటగూడ ఈ కవి యాధ్యాత్మిక దృష్టిని మరియు నీ జగన్నాటక కావ్య ప్రత్యేకతను చాటుచున్నది. పదునైదు పద్యములదీ కవి వంశావతారమున్నది. దాని ననుసరించి శేషాచల కవి వంశ మిట్లున్నది.



శేషాచలుడు
(కృతికర్త)

తాత ముత్తాతలను చెప్పివచోట వారి గ్రామనామము ప్రసక్తి లేదు కాని తండ్రుల తరమును చెప్పునప్పుడు వారు "ఖిల్లా గణపురమందిరు"లని చెప్పినాడు. కనుకనే వీరిపూర్వులు మొదట ఏదుట్లలోనుండి యుందురనియు తరువాత గణపురమునకు వచ్చియుందురనియు నూహించితిని. వంశావతార వర్ణనమందు చివరన తననుగూర్చి కని చెప్పుకొన్న పద్యమీ రీతిగా నున్నది.

మ॥ పర కౌండిన్య కులోద్భవుండ గురుసేవా ప్రీతుడన్ చెన్నయ
స్థిర సత్పౌత్రుడ నాగశాస్త్రి సుతుడన్ శేషాచలా ఖ్యాతిచే
నరయన్ భూమి సురాళి సంబులను మేలైయుండు నేదుట్ల స
ద్వర వంశాబ్జకుడన్ సమస్త జనబాధ శ్రేణి సంపూజ్యుడన్

ఈ పద్యము తరువాతగల వచనమునుబట్టి మనమీతని గ్రంథప్రణాళిక నవగతము చేసికొనవచ్చును. ఆ వచన మచ్చటచ్చట శిథిలముగానున్నను దాని నుదాహరించుచున్నాను.

"వ॥ ఇట్టియే నాబాల్య ప్రభృతి శ్రీరామచంద్ర చరణారవింద మకరంద బిందు కందళిత రసాస్వాదన కాతూహల శుంభ ద్భ్రమద్భ్రమర డింభాయమాన మానసుండనై యొక్కనాడు సుఖశయ్యా తలంబున నిద్దుర జెందియున్న నరుణోదయ సమయంబున స్వప్నంబునందు నర్థ (వారీశ్వరి)రుండును తద్దక్షిణ భాగంబున నొక్క శ్రీ వైష్ణవుండును తత్పురోభాగంబున సకలభూషా విశేషాలంకారిణియై విభూతి సిందూర రేఖాంచిత ఫాలఫలకయ్యునై శిరంబున కిరీటంబు బెట్టి (చేత) వేణువునూని, వైశాఖ స్థా(న) కంబున నిలిచి(...)టంబు సలుపుచున్నొక దివ్యశక్తియు నన్నిట శివుడున్నాడని (.) తంబుగ్గ డించిన నర్థ వారీశ్వరుండు హరేరామ గోవిందాయని యంచ నుడువులు నడుపుచున్న యవసరంబున నపూర్వ వర్తనంబిది యేమొకో! యని స్వప్న జాగ్ర (.) కుండనై తద్దక్షిణ భాగ నివా(సి) శ్రీవైష్ణవ చక్రవర్తి నడిగిన నతడు జగన్నాటకం బిటువంటిదే యని యానతిచ్చిన దిగ్గన మేల్కనిన యనంతరంబు(న) నీ గ్రంథ సరణికి (.....) గలిగె నా శ్రీవైష్ణవ సార్వభౌము(డు)ను శ్రీరామస్వామి యని పెద్ద లానతిచ్చిరి గావున నస్మద్వంశ పరంపరానుస్థానాధి దేవత యతండే కావున తదంకితంబుగా ప్రబంధంబు సేయుంబూనిన నతండు హృత్పద్మ కర్ణికాస్థాన నివాసుండై యిట్లు పలికింప దొడంగె"—

దీని తరువాత షష్ఠ్యంతములున్నవి. ఆటు తరువాత భాగమిట్లున్నది.

"వ॥ సాష్టాంగ దండ ప్రణామంబాచరించి
ఉ॥ ఈ మ(హీ) గద్య పద్యముల నింపె (పలా)రు కృతుల్ జెలంగ నీ
నామహనీయ కావ్యము(న) కంజలి జేసినతించి మ్రొక్కి శ్రీ
రామపదారవింద మకరందముతో (తుల)దూ(గుసి.)
.....ముల గూర్చితి భక్తిర (స్పె)క (ని)వ్వనే"—

పై పద్యమున శేషాచలుని కృతికి మూలమేదైన సూచింపబడినదో లేదో తెలియదు. ఆటుపై కథారంభమైనది.

"వ॥ అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పం బూనిన భరతశాస్త్రాధ్యాత్మ విద్యానుసారంబైన జగన్నాటకంబునకు కథా సూత్రిం బెట్టెదనిన

ఉ॥ శ్రీమ దనంతు డాద్యు(డును) నే(వి)తు డచ్యుతు డాధ్యుడద్వయుం
డై మహనీయ తేజమున నాదియునంతము లేక స్వప్రకా
శామిత(మై)న యిచ్ఛను మహత్వము సేయుటకై నిరంకుశ
ప్రేమను ప్రాద్దు బుచ్చుటకు జేర్కొని కల్పన(గా?) నొనర్చెదాన్
ఉ॥ మేటి (గవిశ్వ?) రూపుడు నమేయగుణుండగునట్టి బ్రహ్మజం
జాటము (మా)ర (నో)ప్పుగ నజ్ఞనము (. .)టకై బనర్చెనీ
నాటక నాటకుండగిన (నా)ణెములైనటువంటి వస్తువుల్
దీటు కొనంగజేసె వతిధీరతి నా (- -)దంబు నొందగన్
క॥ నడిగల తాండవ మనగా
కడువడి లాస్యంబనంగ ఘనమగునీ రెం
డడరించిచీ (. .) దగి (.)
సడలక (సామాజి)కంబు సంపాదించెన్.
క॥ వరతాండవ నటనమునకు
పురుషుడువలె లాస్య నృత్యమునకు చతురయై
సరసికయగు సతిగావలె
నిర(వుగ)నీ యిచ్ఛ(. . . . .)కులు జూచెన్"—

ఇట్లు గూచినంత నొక నవ్యక్త మిథునం బావిర్భవించుటయు వారి వలన సకల సామాజికోత్పత్తి గలుగుటయు సమస్త సృష్టియు క్రమముగా చెప్పబడినవి. ఆ శ్వాసము ముగియుననగా నొక వచనమిట్లున్నది.

"వ॥ అని పలికి విదూషకుండు విశ్వేశ్వరునకు దండ ప్రణామంబు లాచరించి పతాకతల సంశ్లిష్టంబైన అంజలి (హారంబు) నిటల తటంబున ఘటించి సామాజిక స్తవంబు సేయుండలంది"—

ఈ సామాజిక స్తవము స్రగ్విణి, పంచచామరము, వనమయూరము భుజంగ ప్రయాతము, దోధకము, మత్తకోకిల, వృత్తములందున్నవి. వాని తరువాత

"వ॥ ఇట్లు సమస్త దేవతా స్తవంబులు సేయుచున్నయవసరంబున సూత్రధారుండు సముచితంబైన జగన్నాటకం(బునకు) నాది కారణంబైన పాత్రమువచ్చుట యోగ్యంబైన గీతంబుగ్గడించు మనిన మహాప్రసాదంబని విదూషకుండిట్లని తలంచె"—అని కలదు.

ఆటుపై నొక చూర్ణికయు, ఆశ్వాసాంత పద్యములును గలవు. ఆశ్వాసాంత గద్యములం దాయా ఆశ్వాసములందున్న కథాంశములన్నియు క్లుప్తముగా చెప్పబడినవి.

I ఇతి శ్రీమద్రామ చంద్ర కరుణా కటాక్ష వీక్షణలబ్ధ కవితా పాత్రి, ఆపస్తంబ సూత్ర కౌండిన్య సగోత్ర పవిత్ర యేదుట్ల చెన్నయాభిధాన పాత్ర, నాగేశ్వరాంతర్వాణి పుత్ర, సంగీత సాహిత్య భరత శాస్త్రాది సకల కళా ప్రవీణ విద్వజ్జన విధేయ శేషాచల నామధేయ ప్రణీతంబైన జగన్నాటకంబను నహో కావ్యంబునందు అనుక్రమణికయు సత్త్వరూపుడైన పరబ్రహ్మయందు జీవ ప్రకృత్యాది జననంబును, నతండు వినోదార్థంబుగా భరత శాస్త్రాను రూపాధ్యాత్మ విద్యానుసారంబుగా ప్రపంచ నాటకం బారంభించుటయు తద్భరతరింబునందు త్రివిధాండంబులు బుట్టి వికసించిన తద్భూత త్రిశక్తి త్రిమూర్తులన్యోన్య పరిగ్రహ సామర్థ్యంబున నాట్య సామాజిక సంపత్తి నా పరబ్రహ్మాని దేశంబున నిరూపితులై నిలుచుటయు తత్పురమేశ్వరుండు సభా సదనంబు గల్పించి శివోగలంబు(న్న) సమయంబున మార్దంగికాది సామాజిక జనంబు నతనిం బ్రశంసించుటయు బుద్ధి విదూషకుండు మనస్సూత్రధారి యనుమతంబున విప్రమాతృకాగమన సూచనంబు సేయుటయు నను కథలుగల ప్రథమాశ్వాసము"—

II ".....విప్రమాతృకా గమనంబును, ఆయ (- - - - -)ంబు వానికాభినయంబున జెప్పు (- - - - -)దను గమ్యమానులైన విప్రులు వేద శ్రౌత జ్యోతిష సాముద్రిక శకున స్వప్న సాహిత్య వైద్యాది విద్యలు ప్రసంగిమటయు క.(- - - . .)దాల్చి అంగికాభినయంబు (- - -) యించుటయు, తత్పురో భాగంబున చతురంగ బలసమేతులై రాజమంత్రులు చనుదెంచి తమ తమ...టయు...నాట్యాభినయంబులు నలుపుటయు, మాగధులు స్తోత్రంబులు చేయుటయు, వైశ్య మాతృక యేతెంచి యాహార్యంబున నభినయించుటయు తద్వ్యవహార గోత్ర మాతుల కన్యకా వివాహ నిర్ణయంబులును, శూద్ర మాతృక చనుదెంచి సాత్త్వికంబున నభినయించి.....వర్ణ భేదంబులు జెలుపుటయు, (న)కల శక్తి ప్రకారంబు సేయుటయు నను కథలుంగల ద్వితీయాశ్వాసము.

III ".....మహా కావ్యంబునందు నహంకారుండు మమకారియును భార్యతో సమేతుండైవచ్చి తన ప్రభావంబు వక్కాణించుటయు, మోహుండేతెంచి తన స్థితి జెప్పుటయు, (కా)మ గమనంబును (ర)తి వర్ణనంబును, లోభుండు తృష్ణయును పత్నితోడం గూడి చనుదెంచి తన నడక చెప్పుటయు క్రోధుండు హింసయును మహిషీ సహితంబుగా మదమత్సరులం గూడివచ్చి తన ప్రభావంబు రూపించుటయు గాణాద పత్య బౌద్ధజైన చార్వాక శాక్తేయు లేతెంచి తమ స్థితులు పచించుటయు, శైవ వైష్ణవ సంవాదంబుచే యుద్ధంబగుటయు, సుమతియును సాధ్వీసమేతంబుగా వివేకుండరుచెంచి తత్కులహంబు మాన్పుటయు నను కథలుంగల తృతీయాశ్వాసము"—

IV ".....ద్వైత విశిష్టా ద్వైతా ద్వైతులేతెంచి భేద, భేదాభేదా భేదంబులచేత బ్రహ్మ స్వరూపంబు నిరూపించుటయు నను కథలుంగల చతుర్థాశ్వాసము" —

V ".....జగన్నాటకంబను మహా కావ్యంబునందు విరాడ్విగ్రహుండ హంకార భార్యయైన మమ.....శాంతిని వానికిచ్చి పెండ్లిచేసి నిరహంకారుండని పేరుపెట్టుటయు, శాంతి పరిణయంబును,.....నొందుటయు, చంద్రవాయు మన్మథాద్యుపాలంభనంబును, (. .) పూజా విధానంబును, శాంతి గర్భంబును. జ్ఞానదేవుండు జ(నించి) జగన్నాటకంబునకు నచ్చుటయు, జ్ఞానోపదేశంబును (. .)ద భూమీపునితి హాసంబు జెలుపుటయు, ఉదయాస్తమయవర్ణనంబును, శాంతి నిరహంకార జ్ఞానదేవులు జనులకు సంశయ పరిచ్ఛేదంబుగా పలుకుటయు సకలజనులు నప్పరమ పురుషుని నుతి సలుపుటయు నను కథలుంగల పంచమాశ్వాసము"—

పైనుదాహరించిన ఆశ్వాసాంత గద్యములవలన జగన్నాటక ప్రబంధ కథా ప్రణాళిక మనకు స్పష్టముగా గోచరించును, ప్రబోధ చంద్రోదయము వంటి వానిలో మనకీ జగన్నాటకము చివరి మూడాశ్వాసములలోని కథ కొంత కానుపించునుగాని మొదటి రెండాశ్వాసములలోని వృత్తాంతము మాత్ర మీ గ్రంథము వైశిష్ట్యముగా భావింపవలెను.

శేషాచలుని రెండవ కృతి బారిగడుపుల నృసింహ శతకము. ఈ శతకమంతయు సీస పద్యములందున్నది. నృసింహస్వామి పాద మస్తకము వర్ణించు పద్యములును, స్వామి వైభవమును వర్ణించు పద్యములును షోడశోపచార పూజా పద్యములు(కాబోలు)ను, దశవతార పద్యములును ఈ విధముగా నృసింహస్వామి పరముగా నున్నదీ శతకము. అన్ని పద్యములకును ఎత్తుగీతి చివర రెండు పాదములు మకుటమొకే విధముగా నున్నది.

"ప్రీతి నసుబ్రోవు దయతోను యాతుధాన
గణ కరటిసింహ సింగపట్టణ నృసింహ" యనున దీమకుటము. ఈ శతకము కూడ మిక్కిలి శిథిలముగా నుండుటచే పద్యము లెక్కువగా నెత్తి వ్రాయజాలనైతిని. మచ్చునకొకయొక పద్యము దాహరింతును. ఇది షోడశోపచార పద్యములందొకటి కాబోలును. దీని సంఖ్య 35.

సీ॥ ప్రాగ్గిరి మీదను బాలాతపచ్ఛద సాంద్ర దీధితినెల్ల సమయజేసి
కమల కైరవషండ కర్ణికాంత స్థమా పుష్పాడి కాంతుల గప్పిపుచ్చి
పదియారు వన్నెల బరగి నువర్ణమా బంగారు చాయల పాటినొంచి
దినవాధుడస్తమించిన వేళల నెలంగు సాంధ్య రాగంబుల నవురు నవిరి
యలరి పీతాభమై నెలు వనురుచున్న
వస్త్ర యుగ్మంబు నొసగెదవను మతీశ

ప్రీతి నసుబ్రోవు దయతోను యాతుధాన
గణ కరటిసింహ సింగపట్టణ నృసింహ" —

ఈ రెండు కృతుల తరువాత రెండు మూడు [illegible] వ్రాయబడనివి కలవు వానిలో నొకదానిపై మూడు [illegible] ఇవి పై కృతులకు సంబంధించినవి కాకపోయినను వానినిటనుదాహరింతును.

"ముదంబుమీర నీవు నేను ముందె చెల్మిచేసినా
మిదేలపాటి మీరు వాదమిందు వేములందుతీ
పుదా(...)జెలంగెరా(...)లు బెట్టినట్లనే
అదేమి వింతలయ్య నమ్మినట్టి వారి వెంగటన్"—
క॥ కాయలు గూరలువలెనా
రాయణపుర సతుల గోరరాగా పైపా
టీ యెడదలిపెనుగదనీ
మాయలుగల ధర్మవరస మంచిది కృష్ణా
గీ॥ వెలదిబోలు వెల్లివిరియంగ నిన్నుదా
నమర వాదిదేల యందెపొమ్ము
యెత్తుకోలు దిన్నెలిట్టి వల్లూరక
యేల నీకు దానిసేలు కృష్ణా"—

పై కంద పద్యమునన్న నారాయణపుర మెచ్చటిదో? కాళ్వేటి నగరాధీశ్వరుల నారాయణ వనము కాదుగదా! నారాయణపురములు మన దేశమున ప్రతి మండలమునను గలవు. కాని కృష్ణుడెచ్చటెచ్చట గలడో తెలియదు.

ఏదుట్ల శేషాచలుడు పింగళి సూరన తరువాతి వాడనుట నిశ్చయమైనను ఏ కాలమువాడో ఇద మిత్థముగా [illegible] జగన్నాటక వస్తువునుబట్టి ఈ మహాకవి త్రికాలములను [illegible] చేయుచున్నాను.

(ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సౌజన్యంతో)

---డాక్టర్ బి. రామరాజు.

జగత్ప్రఖ్యాతినందిన
శతమూలికాది తైలము
లోహపుడబ్బా పిందూరము 40 రోజులకు, రు/20-
మేహపొడ, సుఖవ్యాధులచే కలుగు బద్గె మచ్చలు మాన్పి రక్తము శుభ్రపరచి, బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలబుతుబాధలు, సెప్టి నష్టసంతానము మాన్పి సంతానము కలిగించును.
శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును
శ్రీ భుజంగరాజ్ వైద్యశాల
తాళ్లరేవు (పోస్టు) తూర్పుగోదావరి జిల్లా.

హైద్రాబాదు లోని పురాణ బ్యాంకింగ్ సంస్థ
జి. రఘునాథ్‌మల్ బ్యాంక్ లిమిటెడ్
ఆకర్షణీయమైన వడ్డీ రేట్లకు డిపాజిట్లు తీసుకోబడును.
సేవింగ్స్ బ్యాంక్: సంవత్సరమునకు 2½%
స్పెషల్ సేవింగ్స్ బ్యాంక్: సంవత్సరమునకు 2%
సంప్రదింపులపై ఫిక్స్‌డ్ మరియు కాల్ డిపాజిట్లకు ప్రత్యేకమైన రేట్లు ఇవ్వబడును.
సరసమైన కిరాయ పద్ధతులపై మీ విలువగల ఆభరణముల నిల్వచేయుటకు
సేఫ్ డిపాజిట్ లాకర్లు గలవు.
ప్రపంచములో ఎచ్చటికయినా రవాణాను, విమానము మరియు రైలు ప్రయాణములు చేయుటకు మా ట్రావెల్ డిపార్టుమెంటు సర్వాన్లు చేయబడును.
సంప్రతించండి :- టెలిఫోన్ నం. 4053.
పూర్తి వివరములకు సంప్రదించండి. పి. సీతారామయ్య సెక్రెటరీ.
టెలిఫోన్ : 4040 & 4041.

జలాంతర్గామి విధ్వంసక దళం ఫ్రాన్సులో ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 25

భారత నౌకాశాఖకు చెందిన తొలి జలాంతర్గామి విధ్వంసక దళానికి యీ నెల 21వ తేదీన ఫ్రాన్సులో దక్షిణాన హైరెస్ వద్ద ఫ్రాన్సు నౌకాదళ వైమానిక స్థావరంలో ప్రారంభోత్సవం జరిగింది.

అలహాబాద్ బ్యాంక్ లిమిటెడ్
స్థాపితం: 1865
చార్టర్డ్ బ్యాంకుకు అనుబంధించబడినది.
అధికారము పొందిన మూలధనము
రు. 1,00,00,000
చందా మూలధనము
రు. 60,00,000
చెల్లించబడిన మూలధనము
రు. 45,50,000
రిజర్వుఫండ్ -
రు. 1,08,00,000
హెడ్డాఫీసు: కలకత్తా
14, ఇండియా ఎక్స్ఛేంజి ప్లేస్
హైదరాబాద్ ఆఫీసు :- జవహర్‌లాల్ నెహ్రూరోడ్
విదేశీ వ్యాపారములు నిర్వహించబడును.
ఎమ్. జె. మాక్‌లారెన్
జనరల్ మేనేజర్.
SABA.

మీరు మీబట్టలను చూచి గర్వించగలరు


"డెట్" తో ఉతుకబడిన వస్త్రములు కాంతివంతముగా కన్పించును. "డెట్" లో ఉత్తరవరములకుగల అపారగుణములు మీయిష్ట వస్త్రములకు క్రొత్త జీవనమును కమకూర్చును.
"డెట్" తో ఉతుకబడిన వస్త్రములు స్వచ్ఛమైన, తెల్లదనమా కన్పించును. "డెట్" లో కక్కిన జిగేర్ మరి మంచే గుణం ఉండుంది. "డెట్" వస్త్రములను మళ్ళ మళ్ళ పరిశుభ్రముగా ఉతుకును, మరియు తెల్లనివస్త్రములను మరింత తెల్లగా చేయును.
క్రొత్త విధానములో మీ బట్టలను ఉతకండి. — అది "డెట్" తో "డెట్" వస్త్రములను బ్రహ్మాండమైన మరియు కనబడేటి జలములలో [illegible] ఉతుకును, మరియు అవి మన్నికయిన మరియు పరిశుభ్రమైన వస్త్రములంత సమమైనవి. - నూలుగాని, పట్టుగాని, [illegible] ఉతికినగాని, తెల్లనివి లేక రంగుతత్త్వములుగాని.
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

చతికిన బ్రతుకులు

శ్రీ బెల్లంకొండ లక్ష్మణసూరి

(గతసంచిక తరువాయి)

చాలా సేపటి దాకా. ఏమీ తోచడంలేదు మధుకు. వెంటరమ్మంటున్నా రాని హృదయాన్నక్కడే విడిచిపెట్టి బరువుగా అడుగులు వేసుకుంటూ వెనక్కిమళ్ళాడు.

ఆ మర్నాడు...సాయంత్రం అదే వేళకక్కడి కొచ్చాడు మధు. ఇంకా సేపటికి తనవేళకు తనూ చేరిందక్కడ. కామె. ఎప్పటిలానే ఇద్దరి చూపులూ గ్రీట్ చేసుకుని పరస్పరం వెనక్కి మళ్ళాయి.

ఆమె కళ్ళలో దీప్తి వేయి కాంతి శలాకల్లా నిర్మలమైన మూసీ నీళ్ళమీద పడి ప్రతిఫలిస్తుంది.

కాల్ల హారన్ల చప్పుడూ మనుషుల నడకల సవ్వడీ. ఎన్నో ఏవో మాటలు బాటలో యినుకజాలుగుకోస్తూ గలగల రేకింతాలుకాడుతూ ఒడ్డుకు తగిలి పడుతూ, లేస్తూ, క్షణమైనా తీరిక లేదంటూ,ఏదోమించి పోతున్నట్టుగావరుగెత్తుతోంది మూసీ, అడ్డంకులకు వెరవనంటూ.

ఇద్దరిమధ్యా వాలుగ్గజాలదూరంతీరానికి దగ్గర్లో—

ఒడ్డుకు తగిలి వెనక్కి తిరిగిన అలలనీటి తుంపర్ల జల్లులు చిలుకుతూందిఇద్దరిమీదామూసీ.

చల్లని గాలి వీస్తోంది మస్తుగా. ఆ గాలికి వెంఖంమీద లాస్యంచేస్తూ ఊగిసలాడే ఎన్నో ఛంగిమల్లో ముంగురులు.

అతని ముఖంలో ఆలోచన్లు తాండవిస్తున్నాయ్.

అల్లంత దూరాన శాంతి జానుకుని మోకాళ్ళపై చీకటి పరుచుకుంది మనిషి వెనకనే నీడలా—

ఆ మంగురుల వెనక కళ్లు మబ్బుల వెనక చందమామలా తొంగిచూస్తున్నాయ్. దేన్నో వెదుకుతూన్నట్లు కన్పించే అవేదన ఆచూపుల్లో తొణికిసలాడుతూ మధు హృదయపు వలపుల తలుపులను తెరచి మనసులో తీయని మమతనే తలపులను జిలిబిలి పెడుతోంది.

విద్యుత్కాంతి వెన్నెల్లా కురుస్తూంది.

మధు హృదయంలో ఆమెను వలచి రిలాంశే అవేదన ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. తట్టుకోలేకపోతున్నాడు దాని ఒత్తిడికి. వలకరించడానికాక్కాలిన ధైర్యంలేదు నీండెల్లో.

ఒకర్ని తప్పించి మరొకరు, ఒకరు చూడనప్పుడు మరొకరు, ఒకర్నొకరు చూసుకుంటున్నారు—

ఎవరు ముందు మాట్లాడాలనే సందిగ్ధంతో కొంతకాలయాపన జరిగింది.

ఆమె మధ్య మధ్యా అప్పుడప్పుడూ చూస్తూన్నది. తనకేసే స్త్రీత్వానికుండే లజ్జ ఆమెను మాట్లాడనీడం లేదు.

ఎంతసేపిలా మూగనోమని ఆమె యిక చొరవచేసుకుని "మీపేరు?" అడిగింది.

"హమ్మయ్య" బ్రతికాము రా! సమస్యాదిలిందని మనసులో అనుకొని ఓ పాడినవ్వు నవ్వి పైకి "మధుసూధన్రావు, "మధు" అంటూంటారందరూ—" అన్నాడు మీపేరు అన్నట్లు కనుబొమ్మ లెగరేస్తూ.

"మాధవి!.....మీదీ పూరేనా?" అనడిగింది.

"ఊహు! కాదు!"

"మరైతే ఇక్కడేం చేస్తూ వుంటారేమిటి? ఏమన్నా జాబా?"

"కాదు. చదువుతున్నా, ప్రీవియస్"

కానేపిద్దరూ మౌనముగా వున్నారు.

"మీ విషయం చెప్పనేసేదుగా!" నవ్వాడు చిన్నగా.

ఆమె కూడా కిలకిలా నవ్వింది. నవ్వుతోంటే తెల్ల మల్లెపువ్వు విరిసినట్లూ, వేయి సన్నజాజులు జలజలా రాలినట్లూ వుంది.

"బి ఎస్సు; రెండో సంవత్సరము నిజాంకాలేజిలో"

ఆ నవ్వు వెనక్కాల వున్న అర్థం గోచరించలేదతనికి. కొంతసేపు మాటలు సాగినై కాబట్టి ఇహ ఫరవాలేదనుకొని, మూలమూలలా దాగివున్న ధైర్యాన్నంతా కూడగట్టుకుని "మీ ఆడాళ్ళవర్థం చేసుకోడం మహా కష్టం!" నర్మగర్భంగా అన్నాడు.

"ఎందుకనో?"

"మిమ్మల్ని కాదనుకోండి! అసలు..."

"నన్ను కాదనుకోండి! అసలు..."

"తూపుల్లా వుంటయ్ చూపులు చురుగ్గా తనుస్తూ, కొంటెగా ఎదటి వాళ్ళను ఆడిస్తూ, చమత్కారం వుంటై మాటలు చక్కిలిగింతలు పెడ్తూ ఎదలో, నవ్వులు కవ్విస్తూంటై

నందవర్ధనాల్లా, అందం చందమామను వందానికి మందలిస్తూంటుంది ఏవీ, ఎవరికీ అర్థంగావ్ సరీగ్గా!—"

"మీది తెలుగు మెయిన్ కదా?"

ఆమె అడిగింది చూపులతో కట్టేస్తూ, పచ్చే చిరునవ్వును వంటితో బిగబట్టి.

"ఔనూ! ఏం అట్లా అడుగుతున్నారు?" ప్రశ్నార్థకంగా చూశాడు ఆమెకేసి.

"అబ్బే! ఏం లేదు- వర్ణాన్ను చూసి తెలియక అడుగుతున్నా. కవిత్వపు పోకడలు కన్పిస్తూంటే- - మీ మగవారు మాత్రం సామాన్యులా? మాటలతోనే యిట్టే కట్టేస్తారు ఎదటి వాళ్ళకి అవకాశం యివ్వకుండానే"

"ఏం? కట్టుబడిపోయారేమిటి కొంపదీసి!?"

"ఇంతవరకూ అలాంటి ప్రమాదము ఏమీ జరగలేదుకానీ- జరిగినా జరగవచ్చు- జరగడానికైతే అవకాశాలు వున్నయి మస్తుగా"

"ఏం ఫరవాలేదులెండి!మీ చూపులకు నేనూ...నా మాటలకు మీరూ..."

"అంత తేలిగ్గానా" హద్దులకు కట్టుబడిన మనం ..." ఆమె మధ్యలో ఆపింది.

"హృదయాలకూ, భావాలకూ హద్దులెవరూ నిర్ణయించలేరు!" సరిముక్తగా అన్నాడామెతో.

"సంఘం?"

"జడిసినవాణ్ణే జడిపిస్తుంది ఇంకా—"

"మీరు వెరవరనా?"

"ఊహు! మరి మీతో...?"

"ఆ! తప్పదు కనక, ధైర్యము లేదు కనక!- ఆదలా వుంచండి! కానీ...ఆ బహువచన ప్రయోగము వుంది చూశారూ! చదువులో, వయసులో, అనుభవంలో చిన్నదాన్ని కనుక--"

"నాకేం అభ్యంతరం లేదు!.... కానీ, సభ్యత..." సందేహిస్తూ అన్నాడు.

"సన్నిహితంలో, ఆప్యాయతలో సభ్యత అంతగా..." అంది.

"ఔనుకానీ, మాధవీ! నువ్వొక తెలివైన అక్కడుండేది..."

"కాదు కాన్నగారూ, నేనూ .." అని బరువుగా నిట్టూర్చింది.

"ఏం? అలా అన్నావ్.....మీ అమ్మ.....?" జంకుతూ అడిగాడు

"అమ్మ నాకు చిన్నప్పుడే కరువయిపోయింది నన్నూ, నాన్ననూ ఏకాకిగా వదిలేసి... అమ్మలాలనా అమ్మప్రేమా... నోచుకోని...నిర్భాగ్యురాల్ని!" ఆమె కళ్ళంట బొటబొటా కారికైన జల బిందువులు.

"గతాన్ని నెమరుకు తెచ్చుకుని తలచి తలచి విచారిస్తూంటే పోయిన దానికోసం వెదుక్కుంటూన్నట్లు, గుండెమీద మోయలేని బరువు మోపినట్లూవుంటుంది. లాభం కించిత్తూ లేకపోగా కృంగదీస్తుంది.. " ఊరడించాడు.

ఓ క్షణంసేపు నిశ్శబ్దంగావుంది. చాలా మందిలేచి వెళ్ళారు. వస్తూన్నారు. ఇంటికి మరలిన టాక్సీలు కాగ్లు, రిక్షాలు, హారన్ లగంటలమోతలు వినవస్తున్నై.

"మాధవీ! మనకు తెలీకుండానే పొద్దుకానా గడిచిపోయింది. యిహ వెళ్ళుదాం"

"పోదాం—" అని లేచింది మాధవి.

కొంతదూరం కల్సి నడిచారిద్దరూ-

"రేపొస్తారు కదూ!.....తప్పకుండా... వస్తా! గుడ్ నైట్!"

"ఓ! తప్పకుండా!— "వెరీ గుడ్ నైట్!"

బరువుగా ఎవరిదారిన వారెళ్ళారెళ్ళగ్గ ఒదల్లేక వొదల్లేక వొదిలి.

ఇంటికి వచ్చాడంతే! ఆ రాత్రంతా నిద్రలేదు! ఏవేవో మధురోహలు. ఆమెకూ, తనకూ, ఏదో విడిపడని సంబంధం ఆమెవలో...తనవలో... ఆమె తనూ...ఏవేవో ఏవేవో ఇలాంటివే...బగలల్లా అతని ఆలోచనల్ను రాత్రిల్లా నిద్రనూ ఆమె వెంటాడి వేధిస్తూండేది. కొద్ది పరిచయంలోనే ఆత్మీయుల్లా తోచింది.

మర్నాడు వాళ్లింటికి వెళ్లాడు.

కాన్నగారికి పరిచయముచేసింది మధును మాధవి. యిద్దరూ పరస్పరం విష్ చేసుకున్నారు. ఒక్కగానొక్కగారాబు బిడ్డ, అందుకని మహా గారాబంగా చూస్తాడు మాధవిని ఆమె తండ్రి. అందులో తల్లిలేంది కావడం మూలాన యింకాస్త ఎక్కువ-వాళ్ళ పరిచయం రోజు రోజుకూ యిలాగే పెరిగి, సన్నిహితమై, స్నేహంగామారి, చివరికి ప్రేమగా పరిణమించింది. ఒకళ్ళను విడిచి మరొకళ్ళుండలేని స్థితి

కూడా ఏర్పడింది చిట్టచివరికి. రోజూ కల్సుకోడం, రోజులో ఎక్కువభాగం మధు వీళ్లింటి దగ్గరే మకాం చేస్తూన్నాడు. అతని పుస్తక సామ్రాజ్యాన్ని యీమే పరిపాలించడం మొదలెట్టింది. మధు, ప్రేమయణ రసాస్వాదనలో పడిపొయ్యాడు పూర్తిగా. తిరచుగా వీళ్ళింటికి వస్తూండడం, చనువుగా తిరుగుతూండడం వీటికి మాధవి తండ్రిమీ అభ్యంతర పెట్టలేదు ముద్దుల కూతురూ, ఆమెతప్ప తనకవగాలేదు కాబట్ట.

ఆకాశాన్ని నల్లటి మబ్బులు చీకటి తెరలా కమ్ముకున్నై. హోరుమంటూ జోరుగా గాలి వీస్తోంది ఉప్పెనలా. నల్లటి ఆమేఘాలలో, తళతళా మెరిసే మెరుపుల కాంతులు, కళ్లుబైర్లు కమ్మేట్టు చేస్తూన్నాయ్. కళ్ళు పొడుచుకున్నా కానరాని చీకటి. ఆకాశమంతా దుర్గ మారణ్యంలా వుంది. హోరున చప్పుడు చేస్తున్నాయ్ మూసీ తరగలు గాలి తాకిడికి. నగరమంతా సద్దుమణిగింది తుపాను గొడువకు. విద్యుద్దీపాల కాంతి మినహాగా అంతా నిద్రాణంగా ఉంది. నయాపూల్ వంతెనమీదుగా మధు ఆలోచిస్తూ నడుస్తూన్నాడు. గాలి ఎతవీర విహారంచేస్తూన్నా తనకేమీ పట్టనట్లు, మూసీ గంభీరంగా "నాకేం భయంలేద"ని జవాబిస్తూన్నట్లుంది. తరగల చప్పుడు ఉరుముల మోతతో మెరుపుల దీప్తి పోటీచేస్తోంది, గాలి వేగంగా బాణంలా దూసుకుపోతోంది. వాటి ఘర్షణే తుపాను. మధు మనస్సులో ఎన్నో ఆలోచన్లు పరస్పరం సంఘర్షిస్తున్నాయ్.

ప్రపంచంలో ఆశ్రయం పొందలేని అనాథులకూ, జీవితంలో సంఘర్షణల తాకిడిని ఎదుర్కోలేని వాళ్ళకూ, ఎదుర్కొని ఓడిపోయినవాళ్ళకూ ఎందరికో హుందాగా, "నేనున్నా" నంటూ, ఆశ్రయమిచ్చిందీ, ఇస్తోందీ మూసీ మూసీ త్యాగశీల.

ఇంటికి చేరదామనే ఆతురతతో గబగబా ఆలోచిస్తూ వస్తూన్న మధు కళ్ళు మిరుమిట్లుకొల్పి బైర్లుకమ్మేట్లు మెరుపొటి మెరిసింది. తళుక్కున లోతట్టులో యిసిక తిన్నెమీద ఏదో ఆకారం నుంచూన్నట్లు అస్పష్టంగా కన్పడింది మధుకు, యీ కాంతికి. పిడుగుపడ్డట్లో ఉరుము ఉరిమింది. మెరుపుకు రెస్పాన్సుగా. వెంటనే మళ్ళీ మెరుపు దానికి జవాబుగా. యిలా వరసగా అవి పోటీలు ఫైటీలు వస్తూంటే అది స్త్రీమూర్తి అని స్పష్టమయింది మధుకు. అటువైపుగా రెండడుగులు వేశాడు మధు. కాస్త కలిగిన కుటుంబానికి చెందిన బానిలానే కనబడిందామె అతనికి.

హృదయం చితికి, మనస్సు గాయపడి, వేరే గత్యంతరంలేక కోర్కెలనూ ఆశలనూ, ఆశయాలనూ, చంపుకుని, ప్రకృతిలో విలీనంగావడంకోసం వస్తారు పిరికివాళ్లు కొంతమంది, ఆత్మహత్య ధైర్యానికి చిహ్నం కాదనీ, పిరికివాళ్లు చేసేపననీ, మహాపాపమనీ తెలీకండా. దీంతో బాధలన్నీ సమసిపోతాయనే భ్రాంతితో.

నిజమే! పాపం! బ్రతికుండి మాత్రం వాళ్ళు సాధించగల్గిందేముంది? ఆశించింది ప్రతీది ప్రతికూలంగా పరిణమిస్తూంటే, జీవితానికి పరమార్థం? మగ్గం ఆమెను సమీపించి సానుభూతి పూర్వకంగా మందలించాడు. అతను సమీపించి పలకరించేవరకూ ఆమె తలలొంచుకునే వుంది. తలెత్తి దీనంగా చూసిందతనికేసి ఆమె.

రెక్కలూడి కదల్లేక విల విల్లాడే విహ్వల విహంగంలా ఆమె మనస్సు కొట్టుకులాడుతోంది. ఏదో అనబోయి, అనలేక ఆమెపడే వేదనా, మనస్సంక్షోభమూ, ఆ సంక్షోభాన్నెదరించలేని బలహీనత, ఆమె చూపులలో ప్రస్ఫుటంగా గోచరిస్తూన్నాయ్.

నైరాశ్యం, నైరాగ్యం చూపుల చాటునించీ, విషాదం వెదవుల చాటునించీ, స్థైర్యం మాటల చాటునించీ, త్యాగం కాయం మాటునించీ, తొంగిచూస్తూన్నాయ్, యీ సాహసానికి తామే కారకులమంటూ-మీరిద్దరూ ఎవరో తెల్సుకోమన్నట్లు తిరుక్కుతో మెరుపు మెరిసింది. ఏ మధునైతే తన ఆరాధ్య దైవంగా ఎంచుకుని, నిరంతరం ధ్యానిస్తోందో ఎవరికైతే తన హృదయం అర్పితమైపోయిందో, ఎవరినైయితే మనసా వాచ ప్రేమిస్తోందో, ఆ మధు సాన్నిధ్యంలోనే వుంది తను. కానీ ఆ మూర్తే తనకు నిర్వికారంగా, భయంకరంగా శత్రువులా తోస్తోందిప్పుడు తన చేగు జీవితానికి. తను మాలతికిచ్చిన మాటతో, తనకున్న తీయని కలలే యిప్పుడు తన జీవితానికి చేగును రుచి చూపించాయ్.

తమ ప్రాంగణంలో తన్నే కాకిగా ఒదలేసి, తమ దారి తాము చూసుకున్నాయ్. జీవితాన్నావరించిన నిరాశతో కృంగిపోలేక శాశ్వతత్వానికి దారితీయాల్సొచ్చింది తను. అలానే శిలలా చూస్తోంది మధుకేసి మనసులో తలపొసూ, తన ప్రేమను దూరగొని, తనకు హృదయాన్నిచ్చిన మాధవి యీమె! మధు కళ్ళు నమ్మలేదీ దృశ్యాన్ని. పగలూ, రాత్రీ, నిద్రలో, మెలకువలో తనేగా సంచరించిన, మాధవేనా ఇంత సాహసానికి ఒడిగట్టిందీ అనే సందేహంతో మధు తల క్రిందైపోతూన్నాడు, ఆమె ఆ స్థితికి అగ్గిమేమిటో, కారణమేమిటో అవగాహనాకాక తికమకపడ్తూ. ఇంతకూ ఆమె నా-ని అనే నమ్మకం కలగలేదతనిలో.

మళ్ళీ మెరుపొటీ మెరిసింది యిహ స్నేహసందేహాని వృత్తిచేసుకోమంటూ. నిజంగా యీ తుఫాను తన మేలుకే వచ్చింది. ఎంతో సహాయంచేసింది వేళకు.

"మాధవీ! నువ్వేనా? ఎవరో అనుకున్నా-యింత అర్ధరాత్రివేళ ఏమిటీ సాహసం? ఎందుకింత పనిచేయ తలపెట్టావ్? యిటు తుఫాను భయమూ. అటు చావు భయమూ లేకుండా, ధైర్యంగా....." అన్నాడు.

"నిరాశలోంచే ధైర్యం పుడుతుంది!" మాధవి దేన్నీ లెక్కచెయ్యనట్లంది.

"ఎందుకు నిరాశ?" మధు అడిగేడు.

"ఏం చూసుకుని ఆశ.....ఎవరున్నారుగనక ఆశ్చేవారూ, తీర్చేవారూ?"

ఆమె యీ మాటలకు మధుకే మాత్రం అర్థం స్ఫురించలే. మాధవి ఏ నా మాటాడేది లేక ఆమెగుండా ఎవరైనానా.....

"ఏం? ఎవరూలేరా?" ఆమె దగ్గర్నించే జవాబు రాబట్టాలనే మధు అడిగాడు.

"ఈ భూమ్మీద ఎవరూలేరు!" అదోలా చెప్పింది మాధవి.

"మీకో యిల్లుందికదూ!" సంభాషణ తప్పిస్తూ అడిగేడు.

"ఔను! ఉంది స్మశానంలో" ఆమె జవాబు.

ఈ మాటల్తో మధు హృదయం మైనంలా కరిగిపోయింది. అతనిలో సందేహాలు అగ్నిపర్వతం బ్రద్దలైనట్లు, పుట్టలోంచి చీమల బారుబైటికొచ్చినట్లూ, జన్మించి తిష్టతీగలా చిక్కుబడి తికమక చేయడం మొదలెట్టాయి.

"చచ్చి సాధిద్దామనుకున్నా నా?"

"బ్రతికుండి మటుకూ సాధించేదేముంది కనక? సాధించేదెప్పుడూ ఏమీలేదు".

ఎందుకంత? నిరాశమాధవీ! ఆత్మహత్య కొడిగట్టేంత విపత్తేమిటి? నీ విపత్తు కాదుకోలేకపోయినా, వినటానికైనా అర్హుణ్ణి గదా కనీసం-" బ్రతిమిలాడుతూన్నట్లడిగేడు మధు.

"ఎవరైనా వినటానికి మాత్రం ఏముంది మధూ! జీవితం వెన్నెల, మబ్బుల కలయిక. నా హృదయం పూవులాంటిది, నుతిమెత్తనిది. నీకు తెలియంది కాదీ విషయం-నేను చెప్పాల్సిన అవసరమూలేదు. వెలుగు నడనభవించగలదు కానీ, చీకట్లో దారిని వెదకలేదు. నా జీవితానికి శాశ్వతమైన చీకటి ప్రాప్తించింది. ఇంతకంటె నేనేమీ చెప్పలేను మధూ!... నన్నొదులు! మన స్నేహానికి ప్రతిఫలం, యింకో జన్మలో.....అదంటూవుంటే....." ఉద్వేగ పూరితంగా ఉన్నాయామె మాటలు.

"నిన్ను తనవాళ్ళుగా భావించుకుని, ఆదరించేవాళ్లెవరైనా వుంటే వాళ్ళతో జీవిస్తావా జీవితశేషాన్ని, చీకట్లో దారి చూపిస్తూ, వెలుగులో, నీ నీడలో పడుస్తూండేవాళ్ళు...!"

"ఊహు! అన్ని ప్రాపంచిక బంధాలనూ తెగతెంపులు చేసుకునే... నేనీ..."

"మాధవీ! ఐతే నన్నేం చెయ్యమంటావ్? వెయ్యి కళ్ళతో, కర్లు కాయలు కాసిపోయేందాకా, నీకోసం కలలు కంటూ, కలవరిస్తూ నీ నీడలో మేడలు కట్టుకునే నేనూ... నన్నేం చెయ్యమంటావ్?"

మాధవికి మళ్ళీ సమస్య వచ్చి పడింది. రెండు ప్రాణాలు తనమీద ఆధారపడుతున్నాయి. ఒకటి తను బ్రతికుంటే తప్పనిది. మరోటి తను చస్తే తప్పంది. ఇద్దరూ ఆప్తులే. ఏం చెయ్యాలి? ఒక ప్రాణాన్ని రక్షించడానికి ఆత్మత్యాగానికి సిద్ధపడితే రెండో ప్రాణానికి అరక పడ్డది. సంకల్ప వికల్పాల సంఘర్షణ. ఈ రెంటికీ సమన్వయం కుదరడము అసాధ్యము. తన జీవితానికిదో అగ్నిపరీక్ష. తన కీపరీక్ష నెదుర్కొనే మనస్థయిర్యం లేదు. మిడతలా అగ్నికి హుతీయవల్సిందే తను...

ఎటూ తేల్చుకోలేక, ఏమీ చెప్పలేక దారి చూపుతూ ముందు మధు నడుస్తూంటే, బంధించిన నివంగిలా తలొంచుకుని ఆలోచిస్తూ వెంట డుంగులు వేస్తోంది మాధవి. తుపాను ఆగింది. వాన కురిసి వెలసినట్లు స్తబ్ధించిపోయింది వాతావరణం. అంతా నిశ్శబ్దంగా వుంది. ఆ నిస్తబ్ధతలోంచే లేవనే రోజు గడవడానికి ధైర్యాన్నీ, బలాన్నీ పుంజుకుంటోంది ఆశ నడిపిస్తే నడిచే "జనం" నిద్రలో.

తను మధు వెంట వెళ్ళి ఏమి చేసేట్టు? తను మాలతికిచ్చిన, దాని మీదే వెయ్యి ఆశలుంచుకున్న, వాగ్దానము సంగతి... తన భావి... ఏమీ తోచడంలేదు. ఏదో కాళ్ళు దీనుకు వెళ్తున్నాయ్, తను వెళ్ళుతోంది, అంతే తనకు తెలిసింది.

వెళ్ళి వెళ్ళి ఒక మొత్తంలో మధు ఆగేంతవరకూ ఆమెకేమీ తెలీదు; అతి నాగాడు. ఆమె ఆగింది. ఆక్కడున్న ముసలి పనిమనిషి, ఒక అమ్మాయిని వెంటబెట్టుకుని మధు రావడం చూసి ఆశ్చర్యాన్ని ప్రకటించింది. అదోలా చూసిందిద్దరికేసి అనుమానాస్పదంగా. ఆ చూపులకు మాధవి ప్రాణం చిల్లార్చుకపోయింది. పైగా తనకు,తనను గురించి మధుకూ, ఇదో అపవాదూ, తీరని కళంకం! రేపొద్దున్న మధు తలెత్తుకునేలా తిరగ్గలడికడింకా?...యిదో బాధ!

రేపొద్దున్న తనేం ముఖం పెట్టుకుని వెళ్ళగలదింక యింటికి...

తన పరిస్థితి చూసి తనకే నవ్వాలో, ఏడ్వాలో తెలీకండా వుంది మాధవికి!...

ఏం చెయ్యడమో, దేన్నూరుకోవడమో- అంతకంటే అగమ్యగోచరము—

మొట్టమొదటిసారిగా చిందరవందరగానున్న తన రూం చూసి, తనకే ఆశ్చర్యమేసింది మధుకు. మానవ నివాసములా లేదది. ఒక కుర్చీ, ఒక మంచం, ఒక టేబిల్, కాగితాలూ, పుస్తకాలూ కాధుడెవదూ లేడన్నట్లు విచ్చలవిడి విహారం చేస్తూ, నేలమీద పడి పొర్లాడుతూన్నాయ్. చక్కచుట్ట దుమ్ము పట్టి ఒక మూలన పడివుంది సంస్కారహీనమై. రూంలోకి వచ్చి లైట్ వేశాడు మధు. మాధవిని వచ్చి కూచోమన్నాడు. ఆమె ముఖం నిరాశతో పాలిపోయినా, ఎంతో ముచ్చటగా వుంది. జుట్టు చెరిగి తైల సంస్కారం లేకపోయినా,ఆ గుండ్రని ముఖం చుట్టూ నల్లని మబ్బులా పరివేషించినట్లుంది. కళ్ళు దోబూచులాడుతూన్నాయ్ బలహీనముగా జుత్తుతో. ఆమె శరీరం అలాంటి పరిస్థితులలోనూ అందంతో వందేమేస్తూన్నట్లుంది. మెళ్ళో పగడాలు పొదిగిన బంగారు గొలుసొకటి వుంది. ఆమెశోభకూ పడుకోటానికి చక్కాడీ ఏర్పాటు చేసి, తను పోయి పేరే పడుకున్నాడు మధు, ఆ అందానికి తనలో తనే మురిసిపోతూ.

ఆ రాత్రి ఆమె పడుకుందనేగానీ, కంటిక్కునుకు పట్టలేదు. ఆమెలో ఏదో ఆవేదన కట్టలు తెంచుకుని పొంగివస్తూంది.తనూ?...తన స్థితీ?... తను చెయ్యాల్సిందీ?... యిదీ సమస్యలు...ఆ ఆవేదన బలానికి తట్టుకోలేక కళ్లు మూసుకుంది మాధవి.

ఏవో తెలిసీతెలియకుండా మస్తగ్గా రెండు రూపాలు తనవేపు కొస్తున్నట్లుంది మాధవికి. కళ్ళు తెరిచి చూసింది. నిజంగానే తనవైపు కొస్తూన్నట్లుందానీడలు.

ఆమెకు భయం వేసింది. ఒళ్లు వొణికింది. అవి సమీపిస్తూన్నాయ్.

"మాధవీ! లే! ఏం చేస్తున్నావిక్కడ? పోదాం పద!" అదోనీడ.

"నేను నీకేం తెల్సు? ఎక్కడికి?" ధైర్యం పుంజుకుని అడిగింది.

"నేను నిజాయితీని- నువ్ నాకు తెలీకపోడమేం? అందరూ నాకు తెల్సు! పద! స్మశానానికి!"

"ఎందుకక్కడికి? వద్దు! మాధవీ!" అంది మరోనీడ.

"నువ్వెవరు?" మాధవి అడిగింది.

"స్వార్థాన్ని ఈ రోజుల్లో అందరూ నాకు మిత్రులే!" నవ్వింది రెండోనీడ.

"నీ మాట నిలుపుకోడానికి! ఒక ప్రాణాన్ని రక్షించడానికి! లే! పద!" అంది మొదటిది.

"మాట నిలువ నెట్టుకోడమా? ప్రాణం నిలబడమా? ఏది ముఖ్యం?" రెండోనీడ.

"మాట ముఖ్యం!" మొదటి నీడంది.

"నీకోసం అహర్నిశలూ తపించే మధు సంగతేంకానా? నీవు నీదారి చూసుకుంటే మధుకేది దారి.....? అతని జీవితం....." రెండోనీడ.

"నీవు మధుకోసం జీవిస్తే మాలతి ...గతేంకానా?.....ఆమె జీవితం అతనిమీద నెయ్యిఆశలుంచుకున్నమాలతి...ఆమెకేదిదారి?" మొదటినీడంది.

"ఒక్కొక్కగానొక్క- మాటకోసం పిచ్చిదానిలా నీకాళ్ళ ముందున్న చక్కని జీవితాన్ని పాడుచేసుకుంటావా? కాలం, జీవితం పోతే తిరిగొస్తాయా?" రెండోనీడ అంది.

"జీవితం పోతే మటుకే.? మాట శాశ్వతంగా నిలిచివుంటుంది. బ్రతికున్నన్నాళ్ళూ నిన్నే తలచుకుంటూంటుంది మాలతి" మళ్ళీ మొదటి నీడ.

"చావటమంటూ జరిగితర్వాత యీ మాటల్తో, మనుషుల్తో మనకేం సంబంధం?"

మాధవికి చికాకుతో తల తిరిగిపోతుంది. ఆమెలేచి కూచుంది రేగిన జుట్టును పీక్కొని. "నాకేది దారి? నాళ్లేమైతేనాకేం... నాదారి నాకు చెప్పిపొండి!" అంది.

"మాధవీ! నువ్ యిద్దరి దారికీ అడ్డంగా నుంచున్నావు. నువ్ తొలిగితే చిక్కొదుల్తుంది. ఆలోచించు! లే" మొదటి నీడ మళ్లీ అంది.

"మధు జీవితం.....?" ప్రశ్నించింది మాధవి.

"పిచ్చిదానా! నీ వల్లనే ఒక జీవి బ్రతుకుతున్నాడనుకోడం మూర్ఖత్వం. నీనో పరిదయం లేనప్పుడు మధు జీవితం సాగి తాలేదా ఇంతవరకూ- నువ్ లేకపోతే సాగిపోదా ముందుకు?" జవాబు చెప్పిందోనీడ.

"మాలతి ఏమయిపోతే నీకేం? నీ ప్రాణం, ప్రేమా కంటే ఎక్కువా నీ స్నేహం?" మరో నీడ.

"నా యీ జీవితానికి శాంతీ సుఖమూలేవ్. నిరంతరం నా అంతర్యంలో మీ యిద్దరి ఘర్షణే - నాకా ఘాత ప్రతి ఘాతాల్నెదుర్కొనే శక్తి లేదు. మార్గం...?" అంది.

"నీ జీవితానికవి లేనప్పుడు ఇతర్ల జీవితాల సమస్యెందుకు నీకు? శాంతీ, సమతా, సౌఖ్యం, స్మశానంలో వుంటాయ్. లే!పోదాం-పద!"అందోనీడ.

చక్కమీంచి లేచి వెళ్లబోయింది మాధవి, అడుగుల్లో అడుగులు వేసుకుంటూ చప్పుడు కానీయకుండా దొంగలా క్రీనీడలో బయటకు. మధుకేసి చూసింది. వెంఖంలో నవ్వు నాట్యం చేస్తోంటే హృదయం ఏ ఆనంద వీధుల్లోనో సంచరిస్తూంటే నిశ్చలంగా నిద్రాదేవి ఒడిలో మైమరచి పడుకున్నాడు మధు. అతని జీవితానికి తన అంతిమయాత్ర ఒక తీవ్ర విఘాతాన్ని, గాయాన్ని తగిలిస్తుంది అనుకుంది మనసులో. గడియారం గోడ మీదనుండి టంగ్ టంగ్ న కాలాన్ని కాలుస్తోంది. మాధవి చూసింది. గడియారం మూడు కొట్టింది. ఆ గంట "నేను నిన్ను గమనిస్తూన్నాలే" అన్నట్లుంది. తనకు చావుదగ్గర కొస్తోంది అడుగులు చూపుతూ. మాధవికి తనేదో సేరం చేస్తున్నట్లు భయమేసింది. రెండడుగులు తొందరగా ముందుకేసింది అటువైపే చూస్తూ. కాలికితగిలి పుస్తకాలపెట్టె నేలమీద పడింది. చప్పుడయింది పెద్దగా. ఎవరంటూ లేచింది మొత్తంలో పడుకున్న పనిమనిషి.

"ఎవరూ లేరు! నేనే!" మాధవి అంది నిబ్బరంగా,

"ఏందమ్మగోరూ! ఇంత రాత్రికడ లేచినూ- కునుకు పట్టలేరా?" అంది పనిమనిషి.

"ఆఁ! మెలుకు వొచ్చింది, లేచానంతే! మనసులో ఏమీ బాగాలేదు" మాధవి అంది.

"అయ్యగోరు మహమంచి నిద్రలో నున్నట్లున్నారు- అంతేనమ్మా-నయనులో అంతే. ఎప్పుడూ మనసులో ఏదో బాధగా వుంటది నిద్ర పట్టదసలు" పనిమనిషి అంది.

తన మాటకర్థం ఇలా తీసింది పనిమనిషి. ఇంతే. తెలియని జనంతో కాస్త మనసిప్పి మాటాడితే. లేక జనమూ, కాకిమాకానూ- వెధన ప్రపంచం. తను సంకల్పించుకున్న చావుక్కూడా రెండో విఘాతం! నిన్నలా తప్పింది- యీసారిలా తప్పింది. చావుకాతకూడా లేదేమో ముఖాన. బ్రతికుండి నిత్యమూ ఆంతర్యంలో జరిగే పోరాటాలలో ఓడిపోయి, కృంగిపోవడం నాసిపెట్టుం దేమోననుకుని మనసులో, మాటాడకుండా పడుకుంది మళ్ళీ.

ప్రొద్దున్నే లేచి, ముందు చేయాల్సిన పనిని గురించా లోచించాయి ఇద్దరూ.

ఆతనామెను ఐడిచి ఉండలేడు- ఆమె...?

ఆతనికామె సర్వస్వం- ఆమెకు ఇతనూ...?

మనమిద్దరం..." మధు సంజ్ఞా మాత్రముగా పూర్తి చేశాడు.

ఆమె మౌనముగా వుంది, ఏమి చెయ్యాలో తోచక. ఏం చెప్పి తప్పించాలి- ఒప్పించాలి మధును? మాలతికిచ్చినమాట..."

మౌనాన్నర్థాంగీకారంగా అర్థము చేసుకున్నాడు మధు.

ఒక్కొక్కపారి, ఒక్కొక్కదానికీ, సంజ్ఞలూ నిరర్థకమైనవెన్నో అర్థాలు డి, వ్యర్థంగా ఎన్నో అనర్థాలకు మూలమౌతాయ్.

హైదార్బాదు విడిచి, దేశంగు భూరు వెళ్ళదామనే నిశ్చయానికి వచ్చాడు మధు చిట్టచివరకి- స్టేషన్ దగ్గరికెళ్ళాడు టైమ్ కనుక్కోవడానికి.

ఆమె మనస్సులో సంక్షోభం, అగ్నిపర్వతంలా మరిగి, కళ్ళి పెళ్లాడే సంకల్ప వికల్పాల, లావాజలం ఉద్రిక్తత ఉపశమించలేదు.

తనిదివరలో చూసిన చిన్న చూపూ ఆత్మాభిమానమూ ఆడ్డొచ్చాయ్ పెట్టని గోడల్లాగా--

రెండు, మూడు రోజులు గాలిలా పరుగెత్తాయ్ రివ్వున దూసుకుని-

ఇదివరలో తను రావడం తెల్సుకుని, తనకొచ్చి కల్సుకోకపోతే ఉండలేక రెక్కలు కట్టుకుని ఎగిరి వచ్చే మాలతి తనొచ్చి మూడుతో జులైనా బయటకు రాలే- ఏదో జరిగి ఉంటుందనుకున్నాడు.

నాల్గోరోజిక వుండబట్టలేక శాళ్ళ పనిమనిషి లక్ష్మిని పిల్చాడు దారిన పోతూంటే. నవ్వుకుంటూ మసి మసి నవ్వుతో లోపలికొచ్చి "ఏంది బాబుగారూ, బాగున్నారా? ఎప్పుడొచ్చారేటి?" అనడిగింది.

"మూడు రోజులైంది" ముఖారముగా జవాబిచ్చాడు మధు.

"మూడురోజులైందా!?- బొత్తిగా కన్పట్టంలేదే బాబుగారూ?మామయ్య గారింటికి రావడమే మానేశారేటి?" అంది.

"ఆఁ! రావడంలే- అవుసరానీ- మాలతి ఊళ్ళో లేదా? కన్పట్టంలేదు అసలు?"

"లేశేం? బాబుగారూ! ఉన్నదు- పాపం! ఆయమ్మ గీత బాగోలేదు- క్స్ప్! నిట్టూర్చింది లక్ష్మి,

మధుకేం అర్థంగాక, సందిగ్ధావస్థలో, ఆదుర్దాతో "ఏం జరిగింది అసలు?" అడిగాడు.

"ఆయమ్

మా వసతి విభాగము నేడే ప్రారంభం

* పరిశుభ్రమైన వాతావరణములో అన్ని అధునాతన సౌకర్యములు గల గదులు.
* నగర మధ్యన ఏర్పాటు చేయనైనది.
* గౌరవాభిమానములతో సేవచేయబడును.
* రుచిగల భోజనము, సరసమైన ధరలు.

దాస్ కేఫ్

భోజన వసతి గృహము

అబిడ్స్ రోడ్ — హైదరాబాదు

ఫోన్: 5129 — గ్రామ్స్: దాస్ కేఫ్

4 వ సంయుక్త వారము

సాఫిలిమ్స్ వారి

వీరాధివీరుడు

తా: సావిత్రి, శివాజీగణేశన్, పండరీబాయి, పద్మిని, ప్రియదర్శిని.

ప్రభాత్ చిత్రా లక్ష్మి

హైదరాబాద్. సికింద్రాబాద్ వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-30, 9-30.

(KRISHNA) —వాణీ ఫిలిమ్స్ విడుదల.

సహాయార్థ ప్రదర్శనము

శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన్

లింగంపల్లి - హైదరాబాద్.

సతీనలఏస్ (కన్నడం)

తారాగణం: పండరీబాయి, రాజకుమార్ తదితరులు.

26 మార్చి 1961 తేదీన

ఉదయం 9-15 గం॥ ప్రారంభము.

దిల్ షాద్ టాకీస్ హైదరాబాద్

రేట్లు: రు. 5/- 3/- 2/- 1/-

టిక్కెట్లు దొరుకు చోట్లు:- ఆజ్ మతాబ్ హోటల్ [illegible], సికింద్రాబాద్, న్యూ వసంత బుకింగ్ [illegible] నిజాం మైసూర్ ఫోన్: హైదరాబాద్.

స్థల విక్రయము: చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ సికింద్రాబాద్.

శివ వారము

ఉదయా స్టూడియోస్ వారి

"సీత" (తెలుగు)

(లవకుశ గాథ)

సంగీతం: ఎమ్. రంగారావు.

సాగర్- హైదరాబాద్

ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥

(Trupix) —విజయ విడుదల.



హైదరాబాదు-ఎ

ఆదివారం, మార్చి 26

[illegible] కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6-40 భక్తి రంజని, 7.00 తెలుగు వార్తలు 7-15 "అమరవాణి" సంస్కృత కార్యక్రమము, (విజయవాడనుండి రిలే. 7-30 ఎస్. బి. దేశపాండే: ఖయాల్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా. 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్చ్ ట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీత్: మధుసూదన్ భావే: ఖయాల్, 8-45 పిల్లలకు పాటలు. 9-00 "లచ్చోంకి లియే" 9-30 లైస్ ఖాన్: సితార్, 10-00 హిందూస్థానీ గాత్ర సంగీతం: మాసిక్ వర్మ, 11-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, మధ్యాహ్నం 1-15 కరంబకార్యక్రమం, నిర్వహణ: చిక్కడ్ పల్లి రేడియో మహిళాసమాజం, మీరుకోరిన పాటలు ఇష్టాగోష్ఠి మంగళం, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా. 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం, పిల్లల కార్యక్రమం 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" రామ పాటలము కూచిపూడి యక్షగానం (2 వ భాగం) 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు 7-30 భక్తి రంజని రికార్డులతో కూర్చినరూపకం (హిందీ) సమర్పణ: వి. రామమూర్తి "రేణు" 8-00 చిత్రసీమ, 8-30 లైస్ ఖాన్: సితార్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఉర్దూను విషయాలు, 9 45 సుగమ్ సంగీత్: సుధామల్హోత్రా, శాంతాసక్సేనా, 10-00 హఫీజ్ అహమద్ ఖాన్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 వయొలిన్ యుగళం, పరూర్ సుందరం అయ్యర్, ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్, 9-00 ప్రసారసమాప్తి.

30.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె 2-10 టి. చౌడయ్య: వయొలిన్, 2-20 హైద్రాబాద్ ఎ వలె, 3-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

30.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, గీతా కళ్యాణం, కథా కాలక్షేపము, అనుముల విశ్వనాథ భాగవతర్ చే. 7-00 తె-వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, ఫిల్మ్ గీతం, రాలిఉద్యమం, ప్రసంగము, 7-30 చిత్రా రావ్ సుబ్రహ్మణ్య పిళ్లై, నేతి శ్రీరామ శర్మ: వయొలిన్, సి. [illegible] శ్యామసుందర్: మృదంగం, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ "విశ్వవిద్యాలయము- దేశం" అను ప్రసంగమునకు తెలుగు అనువాదము, 9-30 హైద్రాబాదు ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మాయిద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 వయొలిన్ యుగళం, పరూర్ సుందరం అయ్యర్, ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్, 9-00 ప్రసారసమాప్తి.

30.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె 2-10 టి. చౌడయ్య: వయొలిన్, 2-20 హైద్రాబాద్ ఎ వలె, 3-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

30.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, గీతా కళ్యాణం, కథా కాలక్షేపము, అనుముల విశ్వనాథ భాగవతర్ చే. 7-00 తె-వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, ఫిల్మ్ గీతం, రాలిఉద్యమం, ప్రసంగము, 7-30 చిత్రా రావ్ సుబ్రహ్మణ్య పిళ్లై, నేతి శ్రీరామ శర్మ: వయొలిన్, సి. [illegible] శ్యామసుందర్: మృదంగం, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ "విశ్వవిద్యాలయము- దేశం" అను ప్రసంగమునకు తెలుగు అనువాదము, 9-30 హైద్రాబాదు ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం ప్రసార విశేషాలు, త్రివర్ణ రాగం, దేశభక్తి గేయం, ఎమ్. వి. రమణమూర్తి, లక్ష్మి 6-40 భక్తి రంజని: దేవీస్తుతి (కాళిదాసు) 7-00 తె-వా, 7-15 అమరవాణి, సంస్కృత కార్యక్రమం, 7-30 త్యాగరాజాకృతిసమామ్నాయం ఎస్. ఆర్. జానకి రామన్. 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి, చిన్న పిల్లల కార్యక్రమము, పాపల్లారా రారండి. జాలేలు, గేయకథ, ఇకచాలు, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 డి. పార్వతి, 1-00 లలిత సంగీతం: వేదకుమారి, రామమూర్తి, కనకవల్లి, టి. పూర్ణచంద్రరావు, 1-30 హాస్య బృందం, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, గీతాకల్యాణం కథాకాలక్షేపం, అనుముల విశ్వనాథ భాగవతర్, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఉత్తరాలకు జవాబులు, 7-45 లలిత సంగీతం: టి. బసవకుమారి, 8-00 మాయూరం గోవిందరాజపిళ్లై: వయొలిన్, తిరుపణ్ణుభానందం: మృదంగం, 9-00 ఆం-వా, 9-15 లలితసంగీతం: టి. బసవకుమారి, 9-30 ఉర్దూ విషయాలు, (న్యూఢిల్లీ నుండి రిలే), 9-45 బిస్మిల్లాఖాన్ బృందం: శహనాయ్ 11-00 డి. పార్వతి, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

అలియాబాద్ ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

హైదరాబాదు, మార్చి 24

అలియాబాదు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవము మార్చి 16 గురువారమున జరిగినది. సమావేశానికి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి అధ్యక్షత వహించారు. ఎడ్యుకేషన్ కమిటీ అధ్యక్షులగు శ్రీ లక్ష్మారెడ్డి స్కూలు డిప్యూటీ ఇనస్పెక్టరు శ్రీ లక్ష్మణరావుగారు, వేదికపై కూర్చున్నారు. వందేమాతరము ప్రార్థనా గీతంతో సభ ప్రారంభమయింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీరామమూర్తిగారు అధ్యక్షులకు స్వాగతము చెప్పారు. తరువాత ఆయన పాఠశాల నివేదికను చదివారు. దానిలో 1917 సంవత్సరం ప్రాథమిక పాఠశాలగా స్థాపింపబడి క్రమక్రమముగా 1958 నాటికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మారిన విధానం నివేదికలో తెలిపారు. విద్యార్థులు రేడియో కార్యక్రమాల్లోను, వినోద కార్యక్రమాల్లోను పాల్గొన్న విషయాలను పేర్కొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో మొదటగా పాఠశాలా విద్యార్థులచే "కుటీరం" బృంద నృత్యము, "కిసాన్" బృంద నృత్యము శ్రీ యాదయ్యగారి నిర్వహణలో చేయబడినవి. శ్రీ వేదగిరిరావు నిర్వహణతో శ్రీ బెనర్జీ రచించిన "నాగార్జున సాగర్" బుర్రకథ విద్యార్థులచే చెప్పబడింది. విద్యార్థులు "వాసన్" నాటకాన్ని ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యనిర్వాహకుడైన శ్రీ వేదగిరిరావు తమ నివేదికను చదువుతూ, పాఠశాలాభివృద్ధికి కారకులైన శ్రీ లక్ష్మారెడ్డి గారికి, శ్రీ లక్ష్మణ రావు గారికి, శ్రీ శ్రీరామమూర్తి గారికి విద్యార్థి సంఘము తరపున బహుమతి లిచ్చారు పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఆటల, పాటల, నృత్యముల విచిత్ర వేషధారణలలో గెలుపొందిన వారికి శ్రీ లక్ష్మారెడ్డిగారిచే బహుమతి ప్రదానము జరిగింది ప్రధానోపాధ్యాయుల వందన సమర్పణ అయిన తరువాత జాతీయ గీతంతో సభ జయప్రదంగా ముగిసింది.

విద్యార్థుల వీడ్కోలు సభ

అలియాబాదు ఉన్నత పాఠశాలా 11 వ తరగతి విద్యార్థులకు మార్చి 15 న వీడ్కోలు ఇవ్వబడింది. ఆ సమావేశానికి స్కూలు డిప్యూటీ ఇనస్పెక్టరు శ్రీయుతులు లక్ష్మణ రావు గారు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీరామమూర్తి గారు శుభాకాంక్షలు తెలుపుతూ, మంచి ప్రవర్తనా ప్రాధాన్యమును విశదపరిచారు. 11 వ తరగతి ఉపాధ్యాయులు శ్రీ సూర్యనారాయణ మాట్లాడుతూ, "పాఠశాల చదువు ముగించి, కళాశాలలో చదువు పూర్తి చేసి, మీ భవిష్యత్తు జీవితంలో ఒక ఉన్నత స్థానము పొందితే ఆ వ్యక్తి తన శిష్యుడని తెలిసినప్పుడు, ఉపాధ్యాయుడు పొందే ఆనందానుభూతి పరుధులు లేరిదవుతుంది ఆ సమయమునైనా నేను చిరకీర్తి నొందుదును" అన్నారు శ్రీ లక్ష్మణరావు గారు "పరీక్షలకు వెళ్ళేముందు నిశ్చలమైన స్థైర్యము, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరం. అందుకే మీ సభ కూడా ఏర్పాటైంది" అని తెలిపారు. శ్రీ అప్జల్ వాఫీక్ సాహెబ్, శ్రీ లక్ష్మారెడ్డిగార్లు విద్యార్థులకు శుభసందేశాలు ఇచ్చారు. ఉపాధ్యాయులు శ్రీ యాదగిరిరావు గారు ప్రసిద్ధమముగా పరీక్షకు పోవుచున్న విద్యార్థులకు శుభాశీస్సులిచ్చారు. 11 వ తరగతి విద్యార్థులు, అతిథులకు ఏర్పాటైన టీ విందుతో సభ ముగిసినది.

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఉపాధ్యాయ ప్రథమ మహాసభలు

విజయవాడ. మార్చి 24

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఉపాధ్యాయ మహాసభలు 18, 19 తేదీలలో ఆంధ్రా ఫిలిం చేంబర్ హాలు గాంధీనగరం విజయవాడలో జరిగినవి.

18వ తేదీ ఉదయం 9-0 గంటలకు పశ్చిమకృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి యస్. సీతారామమ్మగారు జండాప్రతిష్ఠాపన జరుపుటతో మహాసభల కార్యక్రమం ప్రారంభం అయింది.

మధ్యాహ్నము నుండి విషయ నిర్ణయసభ ప్రారంభమయినది. విషయ నిర్ణయసభలకు డా॥ కొమర్రాజు అచ్చమాంబ యం. డి. గారు అధ్యక్షత వహించిరి. ఈ సభను గుంటూరు విద్యాశాఖా రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ గారయిన పసుమర్తి ఆదినారాయణగారు ప్రారంభించిరి. వివిధమున్సిపాలిటీల నుండి వచ్చిన 18 మంది తమ మునిసిపాలిటీలలోని పరిస్థితులను గురించి ఉపన్యసించిరి.

ఆహ్వాన సంఘ ఉపాధ్యక్షులు శ్రీ నిరిపురపు కోటేశ్వరరావుగారు స్వాగతం పలికారు. రాష్ట్రములోని 80 మునిసిపాలిటీలనుండి 150 మంది ప్రతినిధులు ఈ సభలకు హాజరయినారు.

మర్నాడు ఉదయం విషయనిర్ణయ సభ రెండవసమావేశము, శ్రీ నిరిపురపు కోటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగిన సబ్జక్ట్సు కమిటీ విభాగములువర్ధమీ గ్రూపుమీటింగులో చర్చించి తయారు చేయబడిన తీర్మానములు ఈ సభకు అందచేయటం జరిగింది. 40 తీర్మానములు పరిశీలన జరిపి మహాసభలో ప్రవేశపెట్టుటకు అంగీకరింప బడినవి. తరువాత మహాసభలు కన్వీనర్ శ్రీ శంకర కృష్ణమూర్తిగారు ప్రవేశపెట్టిన యూనియన్ ముసాయిదాను నియమ నిబంధనలను ప్రథమ, ద్వితీయ పఠనములు జరిపి చర్చించిన మీదట ఆమోదించుట జరిగింది.

సాయంత్రం మహాసభ ప్రారంభమయినది. సభలకు శ్రీ నడింపల్లి నరసింహారావుగారు అధ్యక్షత వహించిరి. శ్రీ కాశాని వెంకటరత్నంగారు ప్రారంభించిరి. ఈ సభలకు అధ్యక్షత వహించవలసివున్న ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమంత్రి గౌ॥ డా॥ యస్. ఐ. పి. పట్టాభిరామారావుగారు అస్వస్థులుగా వుండుటవల్ల రాజాలకున్నామని, సభలు జయప్రదమగు గాక అని కార్యదర్శి శ్రీ శంకర కృష్ణమూర్తి గారికితంతిద్వారా తెలియ పరచినారు.

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఉపాధ్యాయ యూనియన్ రాబోవు రెండు సంవత్సరములకు ఈ క్రింది ఆఫీసు బేరరులు, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

అధ్యక్షులు: శ్రీ బొగ్గరం వెంకట చంద్రమౌళి (నర్సరావుపేట) ప్రధాన కార్యదర్శి: శ్రీ శంకర కృష్ణమూర్తి (విజయవాడ).

ఉపాధ్యక్షులు:- శ్రీ యుతులు యస్. సూర్యనారాయణ రెడ్డి (విశాఖపట్నం), శ్రీ వి. నరసింహమూర్తి (నర్సాపురం), శ్రీ మలిగి నారాయణాచార్యులు (కర్నూలు)

కార్యదర్శులు: శ్రీ యుతులు కావూరి సూర్యప్రకాశరావు (రాజమండ్రి), శ్రీ వి. సత్యనారాయణ రావు (గుంటూరు)

కోశాధికారి: శ్రీ వి. యస్. పద్మనాభరావు (విజయవాడ).

సభ్యులు: శ్రీ యి. అప్పల నరసయ్య (వాల్తేర్), శ్రీ వి. వెంకటేశ్వర్లు (అమలాపురం), శ్రీ యం. నీరాస్వామి (సామర్లకోట), శ్రీ కలిదిండి సుబ్బరాజు (పాలకొల్లు), శ్రీ టి. బ్రహ్మానందశాస్త్రి (రేపల్లె), శ్రీ యం. కోటేశ్వరశర్మ (తెనాలి), శ్రీ వి. పాచ్. రామచంద్రరావు (కర్నూలు) శ్రీ యం. సుబ్రహ్మణ్యం (ప్రొద్దుటూరు), శ్రీ కె. నాగేశ్వరరావు (ప్రొద్దుటూరు), శ్రీ తెడి. పర్వీశాకర్ (గుంతకల్), శ్రీ సి. పాచ్. రామమూర్తి (గుంటూరు).

మిగిలిన 6 గురిని కోఆప్టు చేసికొనుటకు కార్యవర్గమునకు అధికారమివ్వబడినది.

భారత ఉపాధ్యక్షులు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్, కేంద్ర ప్రభుత్వ మంత్రులు శ్రీ జగ్‌జీవన్ రామ్. శ్రీ కె. సి. రెడ్డి, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారలు, రాష్ట్ర గవర్నరులు శ్రీ బూర్గుల రామకృష్ణారావు, శ్రీ వై. యం. సుబ్బారావు, శ్రీ శ్రీప్రకాశ్, శ్రీ మెహిదీ నవాజ్ జంగ్, శ్రీ వి. వి. గిరి గారలు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వి. డి. జెట్టి, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ మాడపాటి హనుమంతరావు, భారత పార్లమెంటు సభాపతి శ్రీ మావళంకర్, రాష్ట్ర మంత్రులు శ్రీ అబ్బూరి సత్యనారాయణరాజు, శ్రీ పి. వి. జి. రాజు, శ్రీ [illegible], శ్రీ గౌ॥ డా॥ యస్. వి. పి పట్టాభిరామారావు, తిరుపతి యూనివర్సిటీ ఉపాధ్యక్షులు శ్రీ గోవింద రాజులు యింకా పలువురు పెద్దలు మహాసభలు జయప్రద మవాలని దీవిస్తూ సందేశాల పంపారు. సందేశాలను మహాసభలో ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర కృష్ణమూర్తి చదివారు.



హోలిసేల్ వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, మార్చి 24

(క్వింటల్ ధరలు)

నాసికరాంలు	56-00 59-00
గర్కలు	50-00 58-00
పాలకుర్తులు	55-00 57-00
24 నంబర్లు	62-50 64 50
బంగారుతీగెలు	67-80 71-50
గుజ్జులు	58 00 59-50
గొల్లెలియ్యం	49-00 51-50
కుసుమలియ్యం	59-00 60-00
దొడ్డలియ్యం	53-00 55-00
వెంకటగిరి	56-00 58-50
సాంబర్లు	66-00 71-00
కొత్తసాంబర్లు	65-50 66-00
మాకలు	23-00 42-00
వరంగల్ పాం. పాం	74-50 75-00
జన్సి గోధుమలు	57-00 61-00
కుప్పలు	55-30 57-25
కందులు పెద్దవి	42.00 44-00
కందులు చిన్నవి	38.00 39-25
మినుములు	53-00 55-25
పెసలు	46-00 46-75
బెల్లం కొ॥	27-00 31-00
పెసర్లు కొ॥	53-50 57-00
తెల్లొన్నలు	36-00 39-75
ఎర్రొన్నలు	32-00 34-00
మిరపకాయలు	85-00 180-00
పసుపు	87-00 89-00
ఉల్లిగడ్డ కొ॥	12-00 15-00
చింతపండు కొ॥	65-00 85-00
నల్ల నువులు	81-50 82-25
తెల్లనువ్వులు	154-00 172-00
నల్లలు	42-00 48 50
పెద్ద కందిపప్పు	55-00 56-00
చిన్న కందిపప్పు	51-00 52-00
శెనగపప్పు	57-00 58-00
పెసరపప్పు	75-00 76-00
మినుపపప్పు	70-00 72-00
ఆముదాలు	65-00 66-25
లంకపిండి	45-00 46-00
ఇలాతిదాన చిన్న	85-00 88-00
యెర్రనువ్వులు	180-00 185-00
యెర్ర బొబ్బర్లు	52-50 53-00
అల్లం	50-00 60-00
యెల్లిగడ్డ	32-00 55-00
పల్కునూనె	280-00
ధనియాలు	89 00 98-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు

ఫోన్ నెం. 4890.

హైదరాబాద్, మార్చి 24

బంగారం	141.50
ఆభరణ్ పీసులు	141-75
సవరన్	94-00
వెండి 100 తు.	189-00
చిల్లర	2-48

గుడివాడలో ప్రణాళికా ప్రదర్శనం

హైదరాబాదు, మార్చి 24

పంచవర్ష ప్రణాళిక ద్వారా సాధించిన విజయాలను ప్రజలకుచక్కగా పరచడానికి కృష్ణాజిల్లా గుడివాడలో ఓట్లుకాలేజి బిల్డింగులో మార్చి 25 నుంచి 31వరకు ఒక వారము రోజుల పాటు ప్రణాళికాప్రదర్శనం ఏర్పాటు చేయబడుతుంది. రేడియో సమాచార మంత్రిత్వశాఖ ఎగ్జిబిషనుదళం ఏర్పాటుచేస్తున్న యీ ప్రదర్శనంలో ప్రణాళికా ప్రగతికి సంబంధించిన రంగురంగుల ఛార్టులు, ఫొటోలు, పటాలు, మొదలయినవి అమరుస్తారు. ప్రదర్శన స్థలంవద్ద ప్రణాళికలకు సంబంధించిన ఫిల్ములనుకూడా ప్రదర్శిస్తారు.

ప్రకటన

గవర్నమెంటు సెంట్రల్ ప్రెస్ చెంచలగూడ, హైదరాబాదు

గవర్నమెంటు సెంట్రల్ ప్రెస్‌లో యీ క్రింద పేర్కొనిన ఖాళీలకు దరఖాస్తులు పిలువబడినవి. యీఖాళీలు శాశ్వతాధికముగాని పొడిగించబడును.

1. మానో ఆపరేటర్లు:-స్కేలు 90-4-110-5-150-7½-180 ఖాళీలు 8. యోగ్యతలు:-సగటున గంటకు నవరించబడిన 5,000 యన్‌ల కూర్పు వేగము. యెఫిషియన్సీ బారుచాటుటకు 6,000 సరిచేయబడిన యన్‌లు. ఒక గంటకు కీబోర్డులో సరియైన విధముగా పని చేయుటకు బాగుగా తెలిసియుండవలయును. కీబోర్డు మెకానిజమ్ వ్రాతమూలకముగా వ్రాయుటకును, నేరులో చేయుటకును తగు విద్యను కలిగి యుండవలయును. కాస్టింగ్ కేసులలోని, మాట్రిక్స్ కేసులలోని ఫాంట్లు, లేఅవుట్ లైన్ యొక్క కీమెకిక్ తీర్మానించు ఫాంటు యొక్క సెట్టు వివరము బాగుగా తెలిసి యుండవలయును.

2. లైనో మరియు ఇంటరు టైపు ఆపరేటర్లు: స్కేలు: 90-4 110-5-150-7½-180 ఖాళీలు 5 యోగ్యతలు: సగటున గంటకు నవరించబడిన 4,500 యన్‌ల తక్కువ వేగము. యెఫిషియన్సీ బారు చాటుటకు 5,000 యన్‌లు. లైనో ఇంటరు టైపుమిషన్లు పని చేయు భాగముల వివరములు, వ్రాయుటకును నేరులో చేరుటకును తెలిసియుండవలయును.

3. కీబోర్డు మెకానిక్కు:-స్కేలు 90-4 110-5-150-7½-180 ఖాళీలు 1. యోగ్యతలు: (1) మెట్రిక్యులేషను పరీక్ష ప్యాసగుట. (2) మానో టైపు కార్పొరేషన్ శిక్షణింగు స్కూలునుండి కీబోర్డు మరియు కాస్టింగ్ మెకానిజములో ఒక సర్టిఫికెటు కలిగి యుండవలయును. పూర్తిగా నేరుతో చేయు అర్హత గలిగియుండుట. (3) 5 సంవత్సరముల అనుభవము.

4. మానో కాస్టర్లు: స్కేలు 41-2-65 ఖాళీలు 12. అర్హతలు (1) 7 వ తరగతి వరకు చదివియుండవలయును. (2) కాస్టింగ్ పని రొటీన్ అడ్జస్టుమెంటుతోటి తెలిసియుండవలయును. (3) మూడు సంవత్సరముల అనుభవము'

5. కంపాజిటర్లు: స్కేలు 41-2-65 ఖాళీలు 118. యోగ్యతలు: (1) ప్రాంతీయ భాషతోటి 7 వ తరగతివరకు చదివియుండవలయును. (2) గంటకు నవరించబడిన 800 యన్‌ల వేగము కలిగియుండవలయును. (3) మూడు సంవత్సరముల అనుభవము.

6. ఇంపోజర్లు:- స్కేలు 41-2-65-ఖాళీలు 7. అర్హతలు: (1) ఒక్క ప్రాంతీయ భాషతోటి 7వ తరగతి చదివియుండవలయును. (2) 8 పేజీలు గల ఫారమును యెట్లు ఇంపోజు చేయవలయునో తెలిసియుండవలయును మరియు కష్టమైన జాబులకు మార్జినులు రేంజిచేయుటకు తెలిసియుండ వలయును. (3) మూడు సంవత్సరములు అనుభవము.

7. లైండర్లు:- స్కేలు 90-1-45. ఖాళీలు 70. యోగ్యతలు: వాగ్గివ భాగము అర్ధభాగము. రావరు లైండింగు, పేపరు సైజులు, మార్జినులతో అనుభవము మరియు రెండు సంవత్సరముల అనుభవము.

8. రూలింగ్ మిషన్ మాన్:-స్కేలు 90-1-45 ఖాళీలు 12. అర్హతలు (1) చేతితో మరియు శక్తితో నడుపబడు మిషనులలో ఫీడింగ్ చేయుటకు, ఫిన్‌లు కూర్చుటకు తెలిసియుండవలయును. (2) లైండింగు పనులు, వైర్ స్టిచ్చింగ్ కుట్టుట మరియు ఫర్ ఫోరేషను పనులు సహజముగా తెలిసియుండవలయును. (3) కనీసము రెండు సంవత్సరముల అనుభవము.

9. ఫోల్డింగ్ మిషన్ మెన్-స్కేలు 90-1-45 ఖాళీలు 4. యోగ్యతలు: ఫోల్డింగు మిషను నడిపించు శక్తి కలిగి యుండవలయును. మరియు పేపరు సైజులు, మార్జినులు, లైండింగు పనులు తెలిసి యుండవలయును. మరియు రెండు సంవత్సరములు అనుభవ ముండవలయును.

10. కాపీహోల్డర్లు: స్కేలు 41-2-61-3-85-ఖాళీలు 25. యోగ్యతలు: ఒక ప్రాంతీయభాషతోటి మెట్రిక్యులేషను పరీక్ష ప్యాసయి యుండవలయును.

11. ప్రాసెస్ ఆపరేటరు: స్కేలు 62-3-92-4-100 ఖాళీ 1. యోగ్యతలు. (1) 7వ తరగతి వరకు చదివి యుండవలయును. (2) లైన్ హాఫ్‌టోన్ పనికి తడి మరియు యెండిన ప్లేట్లతో పనిచేయుటకు శక్తి కలిగి యుండ వలయును. (3) కనీసము 5 సంవత్సరముల అనుభవము.

12. యెచ్చర్సు, స్కేలు: 41-2-65-ఖాళీలు 2. యోగ్యతలు (1) యెచ్చింగు ప్లాంటు యెలక్ట్రిక్ యెచ్చింగుతోచేరి నడుపుటకు మరియు సరిగుండునట్లు శక్తి- మానోక్రోము మరియు మల్టీక్రోము యెచ్చింగు చేయుటకు తెలిసి యుండవలయును. (2) కెమికల్స్ యొక్క క్వాలిటీలు యెచ్చింగులో యుపయోగపర్చు రంగుల యెచ్చింగులో బాగుగా తెలిసి యుండవలయును. (3) కనీసము మూడు సంవత్సరములు అనుభవము.

13. వెల్డరు: స్కేలు 62-3-92-4-100ఖాళీ 1. యోగ్యతలు యెలక్ట్రిక్ గాస్ వెల్డింగులో చేయుటకు తెలిసి యుండవలయును. (2) కనీసము మూడు సంవత్సరములు అనుభవము.

14. ఫిట్టర్లు: స్కేలు 90-1-45-ఖాళీలు 8. యోగ్యతలు: (1) ముద్రాణ శాలలోని మెషనరీ యొక్క ఫిట్టరు పనిలో ఫిట్టర్ అనుభవము మరియు మెకానికు పని తెలిసి యుండవలయును (2) కనీసము మూడు సంవత్సరముల అనుభవము.

15. కాన్వెంటరు: స్కేలు 41-2-65 ఖాళీలు 2. యోగ్యతలు: బ్లాంకు మెంటింగు అనుభవము మరియు వడ్రంగి పనిలో నిపుణుడుగా యుండ వలయును. (2) కనీసము మూడు సంవత్సరముల అనుభవము.

కరువు భత్యము మొదలగునవి పై ఖాళీలకు రూల్సు ప్రకారము చెల్లించబడును. ఈ పదవుల కన్నింటికి అభ్యర్థులు ముప్పై సంవత్సరముల వయస్సులోపలి యుండవలయును. వయస్సుకు, విద్యకు, సాంకేతిక అర్హతలు అనుభవము మొదలగు సర్టిఫికెట్లతోటి దరఖాస్తులు: "స్పెషల్ ఆఫీసరు, గవర్నమెంటు ప్రెస్, చెంచలగూడ, హైదరాబాదు"కు 1961వ సం॥ ఏప్రిల్ నెల 6వ తేదికాని అంతకుముందుగాని చేరవలయును. దరఖాస్తులు తెల్లకాగితముపై కులము, పుట్టిన స్థలము, మాతృభాష మరియు దరఖాస్తులో పూర్తి చిరునామా వివరములతోటి దరఖాస్తులు పెట్టుకొనవలయును.

ఇంటర్వ్యూకుగాని ట్రయలుకుగాని పిలిచు కాబడిన దరఖాస్తు దారులు వారి సొంత ఖర్చులతో హాజరు కావలయును.

ఆర్. సిద్ధిఖి

ప్రత్యేకాధికారి

గవర్నమెంట్ సెంట్రల్ ప్రెస్, హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టర్డైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడు చున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రం 3-00 గంటల వరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానముగా గల మెదకుసర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే స్వీకరించ బడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్లు అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించ బడుదురు.

| వ. నెం. | ప

కన్నుల పండుగగా, వీనుల విందుగా నడుస్తున్నారు!

ప్రసాద్ ప్రొడక్షన్సువారి:

భార్యాభర్తలు

వాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, పద్మనాభం, కృష్ణకుమారి, గిరిజ, సూర్యకాంతం, సంధ్య, నిర్మల.

తదుపరి మార్పు:

కమల్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్. శ్రీనివాస్ వరంగల్.

—నవయుగ విడుదల.

34 వ మహత్తర వారము

మొగల్-ఎ-ఆజం

ప్యాలెస్ హైద్రాబాదు.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-15 మరియు 9-45 గం॥ మరియు జిల్లా ముఖ్య కేంద్రములలో.

(Bahar) —రెమినీ విడుదల.

రెమినీవారి

ఘుంఘట్

(హిందీ)

నిర్మాత, దర్శకుడు. రామానంద్ సాగర్. సంగీతం. రవి.

తా: వీనారాయ్, ఆసాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయలాల్, మినో ముంతాజ్.

బసంత్ హైద్రాబాద్ (కాచిగూడ బస్‌స్టాప్ వద్ద) అజంతా సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

బసంత్ టాకీస్‌లో ప్రతిరోజు ఉ॥ 10-0 నుండి 12-0 గం॥ మధ్యన, ఆటల సమయములలో ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Bahar)

మార్చి 31 శుక్రవారంనుండి ప్రారంభం॥

బాల బాలికలారా వేచివుండండి!

ప్రేమించి సుఖమయ జీవితమునకై ఎదురుచూచు వారికి చక్కని సందేశమునిచ్చు అసమాన చిత్రము.

బాసు చిత్రా మద్రాస్ వారి

గర్ల్ ఫ్రెండ్

దర్శకత్వం సత్యన్ బోస్. సంగీతం హేమంత్ కుమార్. స్టిల్స్ నహిర్

తా: కిషోర్ కుమార్, వహీదా రహమాన్, బిశ్వజిత్, నజీర్ హుసేన్, ధుమల్, జైసింఘాని.

దీపక్ హైద్రాబాద్. ప్రకాష్ మంగల్‌హాట్. చిత్రా సికింద్రాబాద్.

దిల్‌షాద్ (ప్రయివేట్) లిమిటెడ్ విడుదల.

Edited [illegible] Published by N. Narotham Reddy [illegible] the Golconda Publication Ltd Colo[illegible] Printing Press Hyderabad (A. P.)

నగర వార్తలు

మౌనం అవలంబించ వలసిన ప్రాంతం

హైదరాబాదులోని నిలోఫరి ఆసుపత్రి, సరోజినీదేవి ఆసుపత్రి ముందున్న రోడ్లు "నిశ్శబ్దము అవలంబించ వలసిన ప్రాంతాలు" అని నగర పోలీసు కమీషనరు ప్రకటిస్తున్నారు. మోటారు బండ్లు, సైకిళ్ళు, రిక్షాలు, ఇంకా ధ్వనిని సూచించే బండ్లన్నీ ఆ ప్రాంతానికి వచ్చేటప్పటికి గంట, హారన్ మొదలైనవి మ్రోగించకుండా వెళ్ళవలసిందని ప్రజలకు తెలియజేయడమైంది.

ఆరోగ్య ప్రదర్శనశాల వేళల్లో మార్పు

హైదరాబాదు పబ్లిక్ గార్డెన్సులో ఉన్న ప్రదర్శనశాల ప్రతి సంవత్సరం మార్చి 1 నుండి అక్టోబరు వరకు ఉదయము 9-30—12-00 గంటల మధ్య, సాయంత్రము 4-00—8-00 గంటల మధ్య తెరచి ఉంచబడుతుంది.

కౌలుదారీ బిల్లుపై సెలక్టు కమిటీ

1960 ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ బిల్లుపై నియమింపబడిన జాయింట్ సెలక్టు కమిటీ సమావేశము జూన్ 15 న సాయంత్రము 3-00 గంటలకు హైదరాబాదు పబ్లిక్ గార్డెన్సులోని జూబిలీభవనాలలో జరుగుతుంది.

పారిశ్రామిక వివాదాలు

పని నుండి తొలగించినందుకు గుంటూరు జిల్లా మోటారు వర్కర్ల సంఘానికి చెందిన శ్రీ ఫతేమహ్మద్ కూయజమానులు మెహరాలీ మోటారు సర్వీసు, ఒంగోలు వారికి మధ్య పారిశ్రామిక వివాదము ఏర్పడినందున కార్మికశాఖ గుంటూరు కార్మిక న్యాయస్థానానికి తీర్పు నిమిత్తము పంపారు.

కార్మిక సంఘం నమోదు

భారత కార్మికసంఘాల చట్టంక్రింద అదోని ఇట్టల పరిశ్రమల యూనియన్, ఉద్యోగుల సంఘం, బి. ఎస్. రోడ్డు, అదోని, కర్నూలుజిల్లా, రిజిస్టరైంది. దీనికి అధ్యక్షుడు శ్రీ కె. హనుమంతప్ప, కార్యదర్శి శ్రీ కాశెగం.

ఎక్సైజు మంత్రిపర్యటన

లఘు పరిశ్రమలు, ఎక్సైజుశాఖల మంత్రి, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, ఏప్రిల్ 1 వ తేదీ సా॥ 4-35 గంటలకు రైలుదేరి విశాఖపట్నము వెడతారు. అక్కడ నుంచి ధర్మవరం, విజయనగరం పర్యటించి 3 వ తేదీ సా॥ 4-15 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.

"కొత్త నందికొండ"

నాగార్జునసాగరము రిజర్వాయర్ క్రింద మునిగిపోయే నందికొండ గ్రామవాసులు నల్గొండ జిల్లా మిర్యాలగూడా తాలూకా లోని ఆడివిదేవులపల్లికి చేరువగా పునరావాస కేంద్రము ఏర్పరచుకున్నారు. ఈ కేంద్రాన్ని ఇక నుంచి "కొత్త నందికొండ" అనే పేరుతో స్థారకపరుస్తూ ప్రభుత్వము ఉత్తర్వు నిచ్చింది.

జిల్లా ప్రణాళికా ప్రదర్శన

శ్రీరామనవమి ఉత్సవాల సందర్భములో ఆల్వాలలో మార్చి 25, 26 తేదీలందు హైదరాబాదుజిల్లా ప్రణాళికా ప్రదర్శన ఏర్పాటు జేయబడుతోంది. 25 వ తేదీ సా॥ 5-30 గంటలకు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు ప్రదర్శనకు ప్రారంభోత్సవము జరుపుతారు. జిల్లా కలెక్టరు అధ్యక్షత వహిస్తారు.

పార్లమెంటులో ప్రశ్నలసమయం

ద్విసభ్య నియోజక వర్గాల విభజన

న్యూఢిల్లీ, మార్చి 24

ద్విసభ్య నియోజక వర్గాల రద్దు బిల్లు చట్టం కానున్నందున ముఖ్య ఎన్నికల ఉద్యోగులందరూ అవసరమైన సంఖ్యాపూర్వక వివరాలు, వజ్రాలూ సేకరించి తమ రాష్ట్రాలలోని అసెంబ్లీల తాలూకు పార్లమెంటు ద్విసభ్య నియోజకవర్గాల విభజనపై తగుసూచనలను ఒకపరిచి ఎన్నికల సంఘానికి పంపాలని ఎన్నికల సంఘము కోరింది.

ద్విసభ్య నియోజక వర్గాల రద్దు బిల్లుకు యీ నెల 9 వ తేదీన రాష్ట్రపతి ఆమోదం లభించింది. అది చట్టమయినది. కేరళ, అస్సాం రాష్ట్రాల ద్విసభ్య నియోజక వర్గాల విభజనవిషయంలో ఎన్నికలసంఘం ప్రతిపాదనలు మార్చి 15న ప్రకటించారు. మద్రాసు, పంజాబు, పశ్చిమ బెంగాలు, ఒరిస్సా, మైసూరు, గుజరాత్, ఢిల్లీ తాలూకు ప్రతిపాదనలు యీ వారంలోగా రుకు ప్రచురిస్తారు. నియోజకవర్గాల విభజనకు సంబంధించి రద్దు బిల్లు మినహాగా ఇంకేమీ అవసరం లేదు. గుర్తించబడిన పత్రాలకు చెందిన పెద్దూబ్బుతరగతుల అభ్యర్థుల చిహ్నాలనుసూచించడం ఇకఅనవసరం.

కేంద్ర రెవిన్యూ న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. ఎం. హజర్నవీస్ నిన్న లోక్ సభలో శ్రీ కలికాసింగ్ ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు.

జీవిత భీమా సంస్థ వ్యాపారము

జీవిత భీమా సంస్థ వ్యాపారము 1960 లో ఉన్నత స్థాయిని అందుకుంది. కొత్త వ్యాపారం విలువ రు. 460 కోట్లు అని తాత్కాలిక లెక్కలవల్ల తెలుస్తోంది.

1955 లో అంగీకరించిన భీమా సంస్థలను జాతీయంచేయడానికి ముందు సంవత్సరములో మొత్తం భీమా వ్యాపారము విలువ రు. 260.84 కోట్లు.

ఎక్కువ లాభాలు వస్తున్నందున, ప్రీమియం రేట్లను తగ్గించడము వీలుపడుతుందేమో యీ సంస్థ క్రమేణా పరిశీలించగలదు.

నిన్న లోక్ సభలో శ్రీ మతి సైమూనా సుల్తాన్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకముగా సమాధానం చెబుతూ, కేంద్ర రెవిన్యూ, పౌర వ్యయ శాఖల మంత్రి, డాక్టర్ బి. గోపాల్ రెడ్డి పైవిషయం తెలియజేశారు.

శ్రీ దామనీ అడిగిన మరో ప్రశ్నకు డాక్టర్ గోపాల్ రెడ్డి సమాధానము చెబుతూ, భారతజీవితభీమా వ్యాపార సంస్థ 1960 లో సంపాదించిన విదేశ వ్యాపారం విలువ రు. 9.70 కోట్లు అని వెల్లడించారు.

జ్యూరీపద్ధతి విచారణ

జ్యూరీ పద్ధతి విచారణను తమతమ రాష్ట్రాలలో త్వరలో రద్దుచేయడానికి వీలేరు. మహారాష్ట్ర ప్రభుత్వాలు నిశ్చయించాయి. మైసూరులోను, పశ్చిమ బెంగాలులోను కూడా యీ పద్ధతిని రద్దుచేసే విషయం పరిశీలనలో ఉంది.

ఈక్రింది రాష్ట్రాలలో జ్యూరీపద్ధతి విచారణ అమలులో లేదు:- ఆంధ్రప్రదేశ్, అస్సాం, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, మదరాసు, ఒరిస్సా, పంజాబు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్.

దేశీయ వ్యవహార మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ లోక సభలో నిన్న శ్రీ విభూతి మిశ్రా, శ్రీ రఘునాథ్ సింగ్ అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ పై సంగతి తెలియజేశారు.

ఈ పద్ధతిని ప్రభుత్వం రద్దు చేయదలచిందా? అని ప్రశ్నించగా, ఆ విషయం తేల్చుకోవలసింది రాష్ట్ర ప్రభుత్వాలేననిమంత్రిపర్యుత్తరమిచ్చారు.

"పాకిస్తాన్ దివసము"

పాకిస్తాన్ అంతటా వైభవోపేతంగా జరుపుకున్నట్లు వార్త

కరాచి, మార్చి 24

"పాకిస్తాన్ దివసము" నిన్న పాకిస్తాన్ దేశమంతటా సైనిక, పోలీసు కవాతులతోను, కవిసమ్మేళనములు, యువజనోత్సవాలతోను కడువైభవముగా జరుపబడింది. కరాచి, రావల్పిండి, లాహోర్, క్వెట్టా, ఢక్కాలందు సైనిక కవాతులు జరిగినవి. ఢక్కాలో ప్రెసిడెంట్ జనరల్ అయూబ్ ఖాన్ సైనిక వందనం స్వీకరించారు.

15 సంవత్సరాల క్రితం ప్రత్యేక మహమ్మదీయ రాష్ట్రమేర్పడి కావాలని ముస్లింలీగ్ లాహోర్‌లో ఈ దినమే చేసిన తీర్మాన జ్ఞాపకార్థం ఈ వేడుకలు జరుపబడ్డాయి. పాకిస్తాన్ ప్రభుత్వం ఈ దినాన్ని పురస్కరించుకొని 196 సివిల్ బహుమానాలు 71 సైనిక బహుమానాలు, 27 పోలీసు పతకాలను ప్రకటించింది. ప్రథమ సివిల్ బహుమతి "హిలాల్ - పాకిస్తాన్" మేజర్ జనరల్ మియాగుల్ జహానీబ్‌తలికి యివ్వబడింది. రు. 5,000 రొక్కపు బహుమతితో కూడిన ప్రెసిడెంట్ పతకం శ్రీఫుఖార్ అహమద్‌కు ప్రదానం చేయబడింది.

అక్రమాయిపన్ను వసూలు

ఆపివేయించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 23

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నేడు ప్రశ్నోత్తరాల సమయములో శ్రీ పుసులూరి కోదండ రామయ్య అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిచ్చిన జవాబులో హైదరాబాదు, సికింద్రాబాదు రైల్వేస్టేషన్‌లలోదిగే రైలుప్రయాణీకులు స్టేషన్ నుండి బయటికి రాగానే స్వంత వాడకానికి తెచ్చుకొనే నెయ్యి, ఉల్లిగడ్డలు (పచ్చిగడ్డలు) మొదలైన వస్తువులపై, మునిసిపల్ కార్పొరేషన్ అమలు పరుస్తున్న అక్రమాయి పన్ను విధానము దృష్ట్యా మునిసిపల్ సిబ్బంది సుంకం వసూలు చేస్తున్న సంగతి ప్రభుత్వానికి తెలుసునన్నారు. కాని ప్రయాణికులు నిష్కారణముగా ఆపబడుట లేదని, అక్రమాయి పన్నును నిలుపుదలచేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని ముఖ్యమంత్రి స్పష్టము చేశారు.

రైల్వేస్టేషన్ల అక్రమాయి నోటీసు బోర్డులమీద పన్ను వేయబడు వస్తువుల పట్టీలు యిదివరకే అంటించుట జరిగిందని అక్రమాయి వసూలు చేయు నిబంధనలు బోర్డులపై అంటించుటకు వలను పడదని యీ నిబంధనలు యిదివరకే గెజెట్‌లో ప్రచురింపబడినవని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రములోని ఐదారు భూముల పంపకము విషయములో ఉత్తర్వులివ్వటం జరిగిందని ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, శ్రీ డి. శంకరయ్య అడిగిన అస్వల్పవ్యవధి ప్రశ్నకు యిచ్చిన జవాబులో పేర్కొంటూ యీ సందర్భములో ఒక ప్రకటనను సభముందు వుంచారు.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు యిచ్చిన సమాధానములో హైదరాబాదులో నగర భృతి యిచ్చే తలంపు ప్రభుత్వానికి లేదన్నారు. కేంద్రప్రభుత్వపు నగరాల వర్గీకరణవల్ల రాష్ట్ర అలవెన్సులలో మార్పు జరుగలేదని ఆయన వెల్లడించారు.

(1 వ పేజీ తరువాయి)

మొత్తం 10,000 గ్రామాలకు సంబంధించిన సుమారు 2000 కేంద్రాలను స్వచ్ఛందసంక్షేమ సంస్థలకు బదిలీ చేయడానికి నిర్ణయాలు పూర్తి అయ్యాయనీ, సమాజాభివృద్ధి బ్లాకులలోపల సంక్షేమ విస్తరణ ప్రాజెక్టులలో ఉన్న యీ కేంద్రాలు ఇకమీద కేంద్ర పాంథిక సంక్షేమ మండలి ఇచ్చే గ్రాంట్లతో నిర్వహించ బడతాయనీ, అంటే ప్రజలే యీ కేంద్రాలను స్వయముగా నిర్వహించే దశ ప్రారంభం అయిందనీ ఆమె వివరించారు. 1959 డిసెంబరులో కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి నియమించిన గ్రాంట్ల నిబంధనలసంఘం అమూల్యమైన నివేదికను సమర్పించిందనీ, ఇది అన్ని ప్రభుత్వాలకు ఉపయోగకారిగా ఉండగలదనీ అన్నారామె. నిర్దుష్టమైన సూత్రాలను కట్టుదిట్టంగా ఆచరణలోనికి తేవడానికి దీర్ఘకాలికపద్ధతులను ఆసంఘం సూచించిందనీ, తక్షణమే అమలుజరపడాని కై విపులముగా నిబంధనలను రూపొందించిందనీ, శ్రీమతి దేశముఖ్ వెల్లడించారు.

ప్రజా సహకారం

వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో ప్రజా సహకారాన్ని సమీకరించడానికి ఏమిచర్యలు తీసుకోవాలి అన్నది ఒకముఖ్యసమస్యనని, సాంఘిక సంక్షేమ రంగంలో ప్రజాసహకారాన్ని ఎంత మేరకైనా వినియోగించుకోడానికి అవకాశం ఉందనీ, అంతే కాక యీ రంగంలో ప్రజాసహకారం ఎక్కువగా లభిస్తున్నదికూడానని శ్రీమతి దేశముఖ్ ఉద్ఘాటించారు.

ప్రజలు ఆయా పథకాల వివరాలను సమగ్రంగా అవగాహన చేసుకోవడం అవసరమన్నారు. విద్య, ఆరోగ్యం, మొదలైనవాటికి సంబంధించిన అనేక పథకాలలో లక్ష్యాలు నెరవేరలేదంటే, ప్రజలకు వాటి వివరాలను సరిగా తెలుపకపోవటమే ముఖ్యకారణం అనీ, ప్రజలు యీ పథకాల నిర్వహణకు అవసరమైన సహాయ సంస్థలను సమకూర్చడానికై సిద్ధంగా ఉన్నారనీ, శ్రీమతి దేశముఖ్ అన్నారు.

సంక్షేమ కార్యకర్తలకు ప్రత్యేక ఉద్యోగ శాఖ

సాంఘిక సంక్షేమ కార్యకర్తలకు ఒక ప్రత్యేక ఉద్యోగశాఖను ఏర్పాటు చేయడం అవసరమనీ, పాఠశాల సంక్షేమ రంగంలో సమస్యలు వేరేగా బహుళంగా అభివృద్ధి అవుతున్నాయనీ అన్నారు. ఇకపోతే సాంఘిక రంగంలో వలెనే పారిశ్రామిక సంక్షేమ కృషి కూడా ప్రత్యేకమైన సాంకేతిక విజ్ఞానం అవసరమనీ, కేవలం అభినివేశం ఉంటే చాలునని కనే రోజులు వెళ్ళిపోయాయనీ, ప్రత్యేక శిక్షణ పొందిన వ్యక్తులు యీ రంగంలో కష్టపడి గట్టిగా పనిచేయడం అవసరమనీ శ్రీమతి దేశముఖ్ స్పష్టం చేశారు.

కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ డిమాండ్లు

న్యూఢిల్లీ, మార్చి 24

న్యాయమంత్రిత్వశాఖ డిమాండ్లపై ప్రతిపక్షాలు తీసుకవచ్చిన కోత తీర్మానం నేడు లోక్‌సభలో వీగిపోయింది. తీర్మానానికి వ్యతిరేకంగా 80 ఓట్లు, అనుకూలముగా 12 ఓట్లు వచ్చాయి.

మాజీ ఆడిటర్ జనరల్‌ను ఆర్థిక సంఘ అధ్యక్షునిగా నియమించడంలో ఆటార్నీ జనరల్‌ను సంప్రదించక పోవడాన్ని ఆక్షేపిస్తూ ఈ తీర్మానం ప్రతిపాదించ బడింది.

పర్మనెంటు వే ఇన్సుపెక్టరు సర్వీసు నుంచి తొలగింపు

న్యూఢిల్లీ, మార్చి 24

ఈశాన్య రైల్వేకు చెందిన అలీపుద్వార్ లోని ఎగ్జిక్యూటివు ఇంజినీరు క్రింద పని చేసే ఒక పర్మనెంటు వే ఇన్సుపెక్టరు దొంగకొలతలు వేసి వాటి ఆధారంగా బిల్లు తయారు చేసి కంట్రాక్టరుకు రావల్సిన డబ్బుకంటె ఎక్కువ ముట్టేటట్లు చేసినందుకు ఆ ఇన్సుపెక్టరును సర్వీసు నుంచి తొలగించారు. కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ తాలూకు పిల్లాంగు శాఖ యీ కేసును దర్యాప్తు చేశారు.

మహిళా సమాజకళ్యాణ పథకం

న్యూఢిల్లీ, మార్చి 24

గ్రామ ప్రాంతాలలో మహిళా సమాజ కళ్యాణ పథకం నిర్వహణను నిలుపు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్న వార్తను కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి నిన్న లోకసభలో ఖండించారు.

మహిళా సమాజ కళ్యాణ పథకాన్నే సంక్షేమ విస్తరణ పథకాలని వ్యవహరిస్తున్నారనీ, కొద్ది మార్పులతో వాటి నిర్వహణను కొనసాగిస్తానని కేంద్ర మంత్రి నిన్న లోకసభలో శ్రీ బి.ఎన్ కురిల్ అడిగిన ప్రశ్నకు సమాధానముగా తెలియజేశారు.

ఢిల్లీలో అడ్మిరల్ మార్టాడి నాటా

న్యూఢిల్లీ, మార్చి 24

ఇండోనీషియా నౌకాదళ నిబ్బంది ప్రధానీ నౌకాదళ మంత్రీ అయిన రియర్ అడ్మిరల్ ఆర్. ఇ. మార్టాడినాటా కలకత్తా మీదుగా విమానంలో నిన్న ఉదయం ఇక్కడకువచ్చారు. భారతదేశంలో ఆయన తొమ్మిది రోజులుపర్యటన జరుపుతారు. ఆయన వెంట ఆయన సతీమణి కూడావున్నారు.

పాలం విమానాశ్రయంవద్ద ఆయనకు రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కె. రఘురామయ్య, భారత దేశములో ఇండోనీషియా రాయబారి, ఆయన సతీమణి, భారత నౌకాదళ నిబ్బంది ప్రధాని వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారీ, శ్రీమతి కటారీ, రక్షణ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎమ్. జి. కౌర్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఇండోనీషియా నౌకాదళ మంత్రి నిన్న ఉదయం రాజఘాట్ సందర్శించారు. ఆతరువాత రాష్ట్రపతినీ, నౌకాదళ ప్రధానినీ, రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌నూ, రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కె. రఘురామయ్యనూ, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డినీ కలుసుకున్నారు.

తుది వేలం అమ్మకం

ముషీరాబాద్ (జమిస్తాన్‌పుర మార్కెట్) వద్దగల సుమారు 1400 చ. గజముల స్థలము 2 ప్లాట్లు) దీనిలో 2 నీళ్ళ కుండీలు, 2 నల్లాలు 3/4" సైజువి మరియు నిర్మాణ [illegible] వచ్చురాయి గల [illegible] ఆదివారం ఉదయం 10-0 గం॥ వేలం చేయబడును.

సూచి ప్రవర్స్:

ప్రాపర్టీ అక్షనీర్స్

అమీర్‌పుర, హైద్రాబాద్

(A. A)

వేలం అమ్మకం

మదీనా ఆర్కేడ్ హోటల్ వద్ద 26-3-61 ఉదయం 10-0 గం॥ వేలం జరుపబడును. దేశీయ సంగూన్ టేక్ వుడ్ మంచాలు, కొయ్య దూలములు, బాల్కనీ గ్యాండ్స్, వాసములు, 2'6"×18"×12, 2'8"×7"×6", 2'0"×8"×6", 1'5"×12"×6" 8'×5"×6", 10'×9"×9", 15'×12"×6", 12'×6"×2", 1'4"×5"×2"1'2"×6"×2", 1'2"×4"×2" తలుపులు, ఫర్నిచర్, మంచములు, అలమరాలు మొ॥ సామానులు మున్నగునవి వేలమునకు సిద్ధము.

మహమ్మద్ నూరూద్దీన్ మేనేజింగ్ పార్టనర్ మదీనా ఆర్కేడ్ హోటల్.

శ్రీరామ నవమికి ఐచ్ఛిక సెలవు

హైదరాబాద్, మార్చి 24

శ్రీరామ నవమిని హిందువులు ఐచ్ఛిక సెలవుక్రింద పరిగణించుటకు ప్రభుత్వం నిశ్చయించింది. మార్చి 25 శ్రీరామ నవమి సందర్భంగా ప్రభుత్వోద్యోగులు ఐచ్ఛిక సెలవు తీసుకోవచ్చు. అయితే యింతవరకు తీసుకున్న ఐచ్ఛిక సెలవులతో కూడి ప్రస్తుతము తీసుకోబడు సెలవు 3 రోజులకు మించ కూడదు.

(1 వ పేజీ తరువాయి)

మొబుటు న్యాయబద్ధంగా అధికారంలోకి రాలేదు కనుక అతనికి పార్లమెంటుసమావేశం గిట్టదు. ఐనా మొబుటు, సోంబే, కసావుబులకు అన్ని ప్రధాన రాజ్యాలు మద్దతు ఇవ్వడం విచిత్రంగావుంది. వీరికి వ్యతిరేకమైన పనిని యివ్వడు సమితిచేయుచున్నది. కనుక భారత సేనలు అచటికి వెళ్ళుటను మొబుటు వ్యతిరేకించుటలో ఆశ్చర్యమేమీలేదుఅని తెలిపారు.

టెండరు ప్రకటన

పబ్లిక్ వర్క్సు శాఖలో నమోదు కాబడిన కంట్రాక్టర్ల వద్దనుండి మరియు సుప్రసిద్ధ సంస్థలనుంచి సీలువేయబడిన టెండర్లు యీ క్రింద సదా హరించబడిన పనికి కోరబడుచున్నవి.

క్రమసంఖ్య	పని వివరము	కంట్రాక్టు మొత్తం వుజ్జాయింపు	ప్రథమ ధరావతు సొమ్ము	కంట్రాక్టు విధము	టెండరు పత్రముల యొక్క ధర
1.	హైద్రాబాద్ నగరములో మలక్‌పేటవద్ద ఒక అంతస్థుకల "బి" టైపు క్వార్టర్లు 2 నంబర్లు మరియు ఒక అంతస్థుకల "సి" టైపు క్వార్టర్లు 11 నెంబర్లు 4 వ పేసునందు, 10 వ గ్రూపు కొరకు నిర్మించుటకు.	రూ. 1,10,570/-	రూ. 2,764/-	కె 2.	రూ.న.పై. 5-10

గమనిక

1. టెండర్లు తేది. 15-4-1961 న సాయంకాలము 3-30 గంటల వరకు తీసుకొనబడును.
2. టెండర్లు తేది 15-4-1961 న సాయంకాలము 4-00 గంటలకు ఈ దిగువ సంతకము చేసిన అధికారిచే విప్పబడును.
3. టెండరు పత్రములు షెడ్యూలు రేట్లు, స్పెసిఫికేషనులతో పబ్లిక్ వర్క్సాలయము పనిచేయు సమయములందు తేది 3-4-1961 నుండి 11-4-1961 వరకు పై వివరింపబడిన టెండరు పత్రము ధరను చెల్లించినచో అమ్మబడును.
4. ఒప్పందం పత్రముపై సంతకముచేసిన తేదినుండి (రి) అరు నెలలలోగా పనినంతా పూర్తిచేయవలెను. ఒప్పందం పత్రముపై సంతకము చేసిన తేది మార్కెటుచేసిన తేదిగా పరిగణింపబడును.
5. ఆదాయపు పన్నును పూర్తిగా కట్టినట్లు పథకములను అందజేయగల కంట్రాక్టర్లకు మాత్రమే టెండర్లను పై పనికి సంబంధపత్రములు.
6. పై పనిని ఎం. డి. ఎస్. ఎస్. పద్ధతిని అనుసరించి నిర్వహించ [illegible]

(సం.) టి. వీర్నాధరావు

సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. [illegible]

సర్కిల్ రెడ్‌హిల్స్ హైద్రాబాద్.

టెండరు నోటీసు

ఇందుమూలముగా తెలియపరుచునది యేమనగా [illegible] ప్రభుత్వ పశుపోషణశాల (రైతీఫారం) కరీంనగర్ [illegible] (Sealed Tenders) సీల్డు టెండర్లు, తే. 20-4-61 [illegible] 2 గం॥ పశువులకు చారానిమిత్తమై పై తేదీ [illegible] దాఖలు చేయగలరు. టెండర్లు పత్రములు [illegible] మీరు సూపరింటెండెంట్ కార్యాలయ సమయములో [illegible] న. పై. దాఖలుచేసిన పై టెండర్లు పత్రములు [illegible] దాఖలుచేసిన ఫారములు మరల తిరిగి చారము [illegible] ములు ఒకరికేవర మార్చే అవకాశముకూడా లేదు. [illegible] వారు తమయొక్క పేరు నమోదు (రిజిస్టరు) చేయించుకొనవలెను. టెండరు ఇవ్వవలెను.

షరతులు:-

టెండర్లుతోపాటు 1000 డిపాజిట్ ఉంచవలెను.

నమూనా (2 Pounds) టెండరుతోపాటు సీల్డు గ్లాసు [illegible] మర్డమాన్ లో ఇవ్వగలరు.

ఏ కారణములోనైన టెండర్లను ఒప్పుకొనే లేక త్రోసివేసే అధికారము మాకు వుండగలదు.

ఎవరైన ఏకారణంలేకుండా టెండరుఇచ్చినచో ఒప్పుకోబడదు.

100 వ రోజు.

ప్రభాత్ ఫిల్మ్స్:

ఏక్ ఫూల్-చార్ కాంటే

సంగీతం: శంకర్ జైకిషన్.

తా: సునీల్‌దత్, వహీదారెహమాన్, జానీవాకర్, డేవిడ్, రఫీఖాన్.

లిబర్టీ బషీర్‌బాగ్

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

ప్రభాత్ బాంబేడ్. విజయ హన్మకొండ.

(Nima) —శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

10 వ సంయుక్త వారం॥

భారతాన్యతుని ప్రశంసాపాత్రము పొందినది!

రాజ్‌కపూర్స్:

జిస్‌దేశ్ మేగంగాబహతీహై

సంగీతం: శంకర్ జైకిషన్.

తా: రాజ్‌కపూర్, పద్మిని, ప్రాణ్, చంచల్, లలితాపవార్, [illegible] ముఖర్జీ, సులోచన, తిలారి

దిల్‌షాద్-హైదరాబాదు & మినర్వా-సికింద్రాబాదు

3 ఆటలు: 2-30, 6-, 9-30 3 ఆటలు: 2-30 6-15, 9-45

మరియు

ప్రకాష్-గుల్బర్గా దీపక్ లాతూర్. లిబర్టీ-నాందేడ్.

ముందుగా టికెట్లు బుక్ చేసుకోండి!

(Nima) — దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.